"ప్రపంచంలోని పెద్ద సమస్యలను గమనించండి, అప్పుడు మీ స మస్యలు చిన్నవిగా అనిపిస్తా యి."మీరు ఎంతో శక్తివంతులు. ప్రార్థన చేయండి మరియు ఒక సంకల్పాన్ని (మీరు కోరుకునే దా నిపై దృఢ నిశ్చయాన్ని) తీసుకోం డి. అది నిజంగా మార్పును తీ సుకువస్తుంది. మనస్సుకు ఉండే శక్తి, సంకల్పంలో ఉండే బలం గు రించి మనకు అవగాహన లేదు. అందుకే మనం బాధపడుతూ ఉంటాము.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ




www.prajadeevena.com

ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 342 | మంగళవారం | 13 అక్టోబర్ 2026 | పేజీలు : 04 వెల ₹5


# తప్పుకోని తప్పొప్పుకో

## రాజ్యాంగాన్ని కాపాడేందుకే సీఈసీ రాజీనామా డిమాండ్

తప్పు ఒప్పుకొని అప్రూవర్‌గా మారు!

మీరు ఇక సీఈసీగా ఉండలేరు

మీరు చేసిన తప్పుల వెనుక మాస్టర్మైండ్ వేరే ఉన్నారని తెలుసు

మా ఉద్యమం శివతాండవం..

నెలలు, ఏళ్లయినా కొనసాగిస్తాం

ప్రస్తుత పోరాటాలన్నింటి లక్ష్యం దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటమే

మోదీ సర్కారులోని 200 మంది అధికారులు మాతో టచ్‌లో ఉన్నారు

మీడియా సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

కాన్‌స్టిట్యూషన్ క్లబ్ నుంచి సుప్రీంకోర్టు దాకా విపక్షాల ర్యాలీ

తన పదవికి వెంటనే రాజీనామా చేసి, అప్రూవరా మారిపోవాలని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిష నర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్గాంధీ సూచించారు. జ్ఞానేశ్కు మార్ తన పదవికి రాజీనామా చేసేవరకూ తమ ఉద్యమం కొనసాగిస్తామని.. అది నెల లైనా, ఏళ్లయినా వెనక్కు తగ్గేదే లేదని స్పష్టంచే శారు. తప్పు చేశానన్న భావనతో సీఈసీకి రాత్రి పూట నిద్రకూడా పట్టడం లేదని అన్నారు.







## నిరసనల వేదికల నుంచి జంతర్ మంతర్ అవుట్

దశాబ్దాల ప్రదర్శన వేదికను తొలగించిన ఢిల్లీ పోలీసులు

సీజేపీ, విపక్షాల ఆందోళనలతోనే?.. ప్రత్యామ్నాయంగా 3 ప్రాంతాల ఎంపిక

కాక్రోచ్ జనతా పార్టీ, కాంగ్రెస్ ఆగ్రహం..


4




## ఓట్ చోరీనే బిజెపి గెలుపు రహస్యం

### నాడు 'సైమన్ గోబ్యాక్'.. నేడు జ్ఞానేశ్ గోబ్యాక్

సర్‌తో ఓటు చోరీకి మోదీ, షా, జ్ఞానేశ్ కుట్ర

దీనిపై రాష్ట్రపతి, సీజేఐ స్పందించాలి

రాజ్యాంగబద్ధ వ్యవస్థలు ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి

ఢిల్లీలో మంత్రులు, ప్రజాప్రతినిధులతో రేవంత్

బీజేపీ గెలుపు రహస్యం ఎన్నికల్లో అవకతవకలే: పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ, :** దేశానికి స్వాతంత్ర్యం కోసం ఒకప్పుడు 'సైమన్ గో బ్యాక్' ఉద్యమం జరిగిందని, ఇప్పుడు ప్రజల ఓటు హక్కును కాపాడుకునేందుకు 'జ్ఞానేశ్ గో బ్యాక్', 'ఎస్ఐఆర్ గో బ్యాక్' నినాదాలతో ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ పోరాటం మరో స్వాతంత్ర్య ఉద్యమమని పేర్కొన్నారు. దేశ జనాభా పెరిగితే ఓటర్ల సంఖ్య పెరగాలని, కానీ.. ఓట్లు తొలగించడమేంటని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం (ఈసీ) ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ను ముందుపెట్టి, ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రజల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థలు ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో


మిగతా 2 లో




## దొరికింది దొరికినట్లు దిగమింగుతున్నారు




3


ముఖ్యమంత్రి శాఖలోనే వేల కోట్ల అవినీతి

రేవంత్ తీరుతో తెలంగాణకు తీవ్ర నష్టం

ముఖ్యమంత్రి అవినీతిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సంచలన ఆరోపణలు

ఆంధ్రా కంపెనీలకు ప్రజల సొమ్ము దోచిపెడ్తున్నడు

టెండర్లు వేయొద్దని సీఎంవో నుంచే చెప్తున్నరు

కాదని వేస్తే మా కంపెనీని డిస్క్వాలిఫై చేశారు

రాష్ట్రం కోసం అప్పులు తెచ్చి ఇట్లా దోచుకుంటరా?

ఈ దోపిడీపై రాహుల్‌గాంధీకి ఫిర్యాదు చేస్తా..

రేడియల్ రోడ్లపై వదిలిపెట్ట! సుప్రీంకోర్టుకూ వెళ్తా






3


## అన్నదాత ఆందోళనలపై రేవంత్ ప్రభుత్వం మొద్దునిద్ర

### రైతుల ఇక్కట్లు గాలికొదిలేసి సీఎం చక్కర్లు

పంటలు ఎండిపోయి సబ్‌స్టేషన్లు, రోడ్లపై ధర్నా చేస్తుంటే ఏ మాత్రం పట్టదా?

ఎల్‌నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు, సంస్థలు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం మొద్దునిద్ర

అధికారులతో వీసీ కూడా నిర్వహించలేని దౌర్భాగ్యపు కాంగ్రెస్ సర్కార్

రైతుల పంటల సాగుకు నీళ్లు లేవు.. బీర్ల ఉత్పత్తికి మాత్రం నీళ్లు ఇస్తరటా..?

జూరాల నుంచి నీళ్లు తీసుకున్నారని రైతులపై కేసులు పెట్టిన సర్కార్

సర్కార్ పై బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ మండిపాటు

## కాంగ్రెస్ ది బిన్ లాడెన్ జాతి

ఆ పార్టీకి సరిపోయేది రాముడు కాదు లాడెన్

ఓట్ల తొలగింపుపై పొన్నం సవాల్‌కు సిద్ధం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు




3


కాంగ్రెస్ పార్టీది రాక్షస జాతి అని... ఆపార్టీకి సరిపోయేది శ్రీరాముడు కాదని, బిన్‌లాడెన్ అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.ాంగ్రెస్ ఈజ్ ముస్లిం అని చెప్పే రేవంత్‌రెడ్డికి శ్రీరాముడి పేరు ఎత్తే అర్హతే లేదు.." అని స్పష్టం చేశారు.

# కాళేశ్వరం పునరుద్ధరణకు శ్రీకారం

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు సంబంధించిన ప్రాథమిక డిజైన్లు సిద్ధమయ్యాయి. డిజైన్ కన్సల్టెన్సీ ఆఫ్ ఇండియా సంస్థ డిజైన్లు, డ్రాయింగ్స్‌ను సిద్ధం చేసి తాజాగా రాష్ట్ర నీటిపారుదల శాఖకు అందజేసింది. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ చర్యలపై కేంద్ర జలశక్తి శాఖ ఏర్పాటు చేసిన సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ఈనెల 14న ఉదయం 10.30 గంటలకు న్యూఢిల్లీలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీసీఏ) సమావేశ మందిరంలో భేటీ అయి ఈ డిజైన్లు, డ్రాయింగ్స్‌ను పరిశీలించనుంది. కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ)లోని బ్యారేజీ, కాలువల రూపకల్పన విభాగం డైరెక్టరేట్ సోమవారం ఈ మేరకు నోటీసు జారీ చేసింది. డిజైన్ కన్సల్టెన్సీ అందించిన డిజైన్లు, డ్రాయింగ్స్‌ను ఆమోదించే అంశంపై కమిటీలో చర్చించి కీలక నిర్ణయం తీసుకోనున్నారు. బ్యారేజీల్లో లోపాలను గుర్తించడానికి నిర్వహించిన వివిధ రకాల పరీక్షలు, కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ విశ్లేషణలతో పాటు 3డీ మోడల్ స్టడీస్‌పై నివేదికను సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్(సీడబ్ల్యూపీఆర్ఎస్) నిపుణులు కమిటీ ముందుంచనున్నారు. డిజైన్లు, డ్రాయింగ్స్‌ను సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ఆమోదిస్తే వెంటనే తుది డిజైన్లను సిద్ధం చేసి.. పునరుద్ధరణ పనులకు అంచనాలను తయారు చేసి మంత్రివర్గ ఆమోదంతో పనులు ప్రారంభించాలని సర్కారు భావిస్తోంది.

# టెండరు ప్రక్రియను అడ్డుకోలేం

## రేడియల్ రోడ్డు టెండర్ల వివాదంలో

## ఎల్-1 బిడ్డర్ వాదన వింటాం: హైకోర్టు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కొత్వాల్‌గూడ (బుద్వేల్) నుంచి నేషనల్ హైవే 167 ఎన్ (నాచారం, కోస్గి / కొడంగల్) వరకు 81 కిలోమీటర్ల మేర నిర్మించ తలపెట్టిన రేడియల్ రోడ్డు ప్యాకేజ్-2 పనులకు సంబంధించిన టెండర్ వివాదంలో ఎల్-1 (విజయవంతమైన బిడ్డర్) సంస్థను కూడా ప్రతివాదిగా చేర్చాలని హైకోర్టు సూచించింది. ఇప్పటికే టెక్నికల్, ప్రైస్ బిడ్లు తెరిచిన నేపథ్యంలో విజయవంతమైన బిడ్డర్‌తోపాటు అన్నిపక్షాల వాదనలు వింటామని పేర్కొంది. ప్రజా ప్రయోజనాల కోణంలో టెండరు ప్రక్రియను ఇప్పటికిప్పుడు అడ్డుకోలేమని స్పష్టం చేసింది. రేడియల్ రోడ్డు టెండర్‌కు సంబంధించి తమ టెక్నికల్ బిడ్‌పై అనర్హత వేటు వేయడం చెల్లదంటూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రా అండ్ మైనింగ్ లిమిటెడ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం.. తాము ఇవ్వబోయే తుది తీర్పునకు లోబడి టెండర్ భవిష్యత్తు ఉంటుందని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా ఈ పిటిషన్ సోమవారం మరో సారి జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయి వాదిస్తూ టెండర్ ఫైనల్ చేయకుండా హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్, గ్రోత్ కారిడార్ లిమిటెడ్ చీఫ్ జనరల్ మేనేజర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. తాము తాజాగా దాఖలు చేసిన మధ్యంతర అప్లికేషన్‌పై విచారణ చేపట్టి మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే అధికారం ఈ కోర్టుకు ఉందని తెలిపారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ తేరా రజినీకాంత్‌రెడ్డి వాదిస్తూ.. ఇప్పటికే టెక్నికల్, ప్రైస్ బిడ్లు తెరిచామని, బిడ్డర్ల అర్హతలను నిబంధనల ప్రకారం అధికారులు నిర్ణయిస్తారని తెలిపారు. ఈ దశలో టెండర్ ప్రక్రియలో జోక్యం చేసుకోరాదని కోరారు. అధికారులు దురుద్దేశంతో వ్యవహరించినట్లు ఎలాంటి ఆరోపణలు రాలేదని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ వివాదం పిటిషనర్ కంపెనీ ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ చెల్లుబాటు, దానిపై సంతకం చేసిన అధికారి హోదాకు సంబంధించినదని, ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేసిన తర్వాతే పూర్తి స్థాయిలో పరిశీలిస్తామని తెలిపింది. ఎల్-1 బిడ్డర్‌ను కూడా ప్రతివాదిగా చేర్చాలని, ప్రతివాదులు రెండు వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఎల్-1 వాదన విన్న తర్వాత మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని పేర్కొంది.

# ఉపాధి కోసం వెళ్లి.. మృత్యువుతో పోరాటం

## రియాద్ ఎయిర్‌పోర్టుపై క్షిపణి దాడిలో కామారెడ్డి వాసికి తీవ్రగాయాలు

**ప్రజా దీవెన, నిజామాబాద్ :** సౌదీ అరేబియాలోని రియాద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై శనివారం జరిగిన క్షిపణి దాడిలో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన షేక్ సయీద్ (36) తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. రియాద్‌లోని కింగ్ ఫహద్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఆస్పత్రిలో ఆయనకు చికిత్స అందిస్తున్నారు. కామారెడ్డిలోని సైలాన్‌బాబా కాలనీకి చెందిన సయీద్ 12 ఏళ్లుగా సౌదీ అరేబియాలో ఉంటున్నారు. కొన్నేళ్లుగా రియాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని స్టార్‌బక్స్‌లో ఉద్యోగం చేస్తున్నారు. హూతీలు జరిపిన ఈ క్షిపణి దాడిలో 13 మందికి పైగా మృతి చెందగా, సుమారు 300 మంది ఉద్యోగులు గాయపడినట్లు సమాచారం. సయీద్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలని వారు కోరుతున్నారు. ఈ దాడుల్లో హైదరాబాద్‌కు చెందిన యూసఫ్ అలీ మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులు గాయపడిన విషయం తెలిసిందే.

### రష్యాలో బాన్సువాడకు చెందిన అఫ్జల్‌ఖాన్ మృతి?

రష్యా సైన్యంలో చిక్కుకుని బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామానికి చెందిన అఫ్జల్‌ఖాన్ (43) అనే వ్యక్తి మృతిచెందినట్లు తెలుస్తోంది. ఉపాధి కోసం రష్యాకు వెళ్లిన ఆయన పది రోజుల క్రితమే మరణించినట్లు సమాచారం. అఫ్జల్‌ఖాన్‌తో పాటు సైన్యంలో చిక్కుకున్న నిజామాబాద్ జిల్లా పెద్ద వాల్గోట్ గ్రామానికి చెందిన సిర్పు అశోక్ తన భార్యకు పంపిన సందేశం ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. "డ్రోన్ వచ్చి ఢీకొట్టడంతో అఫ్జల్‌ఖాన్ చచ్చిపోయిండు.. నాకూ గాయాలయ్యాయి. రాత్రింబవళ్లు పదిరోజులు నడిచినం.. ఒక దగ్గర పట్టుబడినం.. నాతో 50 మంది వస్తే అందరూ ఖల్లాస్ అయిండ్లు.. ఇద్దరమే మిగిలినం" అని వాయిస్ మెసేజ్‌లో అశోక్ ఆవేదనను వినిపించారు. ఇదే విషయాన్ని అఫ్జల్‌ఖాన్ తమ్ముడు అంజద్‌ఖాన్ కూడా తెలిపారు. అయితే దీన్ని రష్యా ప్రభు త్వం గానీ, భారత ఎంబసీ గానీ అధికారికంగా ధ్రువీకరించకపోవడంతో బాధిత కుటుంబసభ్యులు తీవ్ర ఆం దోళన చెందుతున్నారు. అఫ్జల్‌ఖాన్ మృతిని అధికారికంగా నిర్ధారించి, మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విదేశాంగ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కోరుతున్నారు.

### సుదర్శన్ గౌడ్ కుటుంబానికి సీఎం రూ. 6 లక్షల ఆర్థిక సాయం

రష్యా- ఉక్రెయిన్ యుద్ధంలో గతనెల 1న ప్రాణాలు కోల్పోయిన జగిత్యాల జిల్లా హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్‌గౌడ్ కుటుంబానికి సీఎం రేవంత్‌రెడ్డి రూ. 6 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఉపాధి కోసం 4 నెలల క్రితం ఉక్రెయిన్‌కు వెళ్లిన సుదర్శన్ క్షిపణులు, డ్రోన్ దాడుల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోవడం పట్ల సీఎం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, సంతాపం తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

# ఓట్ చోరీనే బిజెపి గెలుపు రహస్యం

మొదటి పేజీ తరువాయి

ఓటు చోరీ వ్యవహారంపై రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఓట్ బచావో.. దేశ్ బచావో ఆందోళనలో భాగంగా సోమవారం ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. గతంలోనూ ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిందని, అయితే 1950లో నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటుహక్కు లేనివారికి ఓటుహక్కు కల్పించారని తెలిపారు. తర్వాత ఇందిరాగాంధీ, వాజపేయి ప్రభుత్వాల కాలంలోనూ ఎస్ఐఆర్ జరిగిందని, కానీ.. ఆనాడు తాతలు, ముత్తాతలకు ఓటు ఉంటేనే అనే అర్థం పర్థం లేని కారణాలేమీ చూపలేదని పేర్కొన్నారు.



### ప్రత్యర్థులను దెబ్బ తీసేందుకే..

తమ అధికారానికి అడ్డుగా ఉన్న రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు మోదీ ప్రభుత్వం గతంలో ఈడీ, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖ, నార్కోటిక్స్ విభాగం వంటి సంస్థలను ఉపయోగించుకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు వాటితో ప్రత్యర్థులను ఎదుర్కోవడం కష్టమవుతోందనే ఉద్దేశంతో ఎస్ఐఆర్‌ను తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన రాజ్యాంగబద్ధ సంస్థ అని, దానిని రాజకీయ అవసరాలకు ఉపయోగించుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హితవు పలికారు. ఎన్నికల సంఘం విశ్వసనీయత దెబ్బతింటే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోతుందన్నారు. గతంలో ఎన్నికల సంఘం ఒక్క కమిషనర్ నేతృత్వంలో పనిచేసేదని, అయితే ఈ సంస్థలో మరింత పారదర్శకత తీసుకువచ్చేందుకు నాటి ప్రధాని పీవీ నర్సింహారావు ముగ్గురు కమిషనర్ల విధానాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. గతంలో ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రధాన ప్రతిపక్ష నేత భాగస్వామ్యంతో నియామక ప్రక్రియ సాగేదని, అయితే మోదీ ప్రభుత్వం 2023లో ఈ విధానాన్ని మార్చిందని తెలిపారు. సీజేఐ స్థానంలో కేంద్ర హోంమంత్రిని చేర్చారని, నిర్ణయాలను తమకు అనుకూలంగా తీసుకునేందుకే ఈ మార్పులు చేశారని మండిపడ్డారు. జ్ఞానేశ్‌కుమార్‌ను సీఈసీగా నియమించే సమయంలోనే రాహుల్‌గాంధీ తీవ్ర అభ్యంతరం తెలిపారని గుర్తు చేశారు.

### దళితుల ఓట్లను తొలగించే కుట్ర

దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజల ఓటు హక్కును తొలగించేందుకు కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దేశ యువత ఓట్లను తొలగించే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయన్నారు. సోషల్ మీడియాలో బీజేపీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టేవారిని లక్ష్యంగా చేసుకుని వారి ఓటుహక్కును తొలగించే యోచనలో ఉందన్నారు. ఈ ప్రమాదాన్ని తొలుత గుర్తించి దేశ ప్రజల దృష్టికి తీసుకొచ్చింది రాహుల్ గాంధీయేనని వెల్లడించారు. ప్రతిపక్షాలే కాకుండా అధికార పక్షంలో ఉన్నవారు కూడా ఈ అంశంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారని, బీజేపీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి వంటివారు దీనిపై గొంతెత్తడమే ఇందుకు నిదర్శనమని అన్నారు.

జ్ఞానేశ్‌కుమార్ నియామకంలో ఎలాంటి కుట్ర లేదని మోదీ, అమిత్ షా భావిస్తే.. ఆయనను తొలగించాలనే డిమాండ్లపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రజలు ఆందోళనలు చేపడితే ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. బీజేపీకి కొంతమేర బలం ఉన్న రాష్ట్రాల్లో ఆ పార్టీ విజయాలకు ఓటర్ల జాబితాలో జరుగుతున్న మార్పులు కూడా కారణమనే అనుమానాలు ఉన్నాయన్నారు. 2014లో మోదీ తొలిసారి ప్రధానమంత్రి పదవికి పోటీ పడిన సమయంలో దేశంలో సుమారు 81 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని రేవంత్ తెలిపారు. 2019లో ఈ సంఖ్య సుమారు 91 కోట్లకు, 2024 ఎన్నికల నాటికి సుమారు 97 కోట్లకు చేరిందని వివరించారు. 2026లో ఇప్పటికే 13 కోట్ల ఓట్లను తొలగించారని ఆరోపించారు. తొలగించే ఓట్ల సంఖ్యను 20 కోట్లకు పెంచే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా పెరిగితే ఓటర్ల సంఖ్య పెరగాలా? తగ్గాలా? అన్నది సాధారణ ప్రశ్నేనని, దీనికి ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



### రెండు వర్గాలను సృష్టించే యత్నం..

దేశంలో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు హక్కు లేనివారనే రెండు వర్గాలను సృష్టించే పరిస్థితి ఏర్పడుతోందని సీఎం రేవంత్ అన్నారు. సంపన్నులు బీజేపీకి మద్దతుగా ఉంటారని, పేదలు ఆ పార్టీకి వ్యతిరేకంగా ఉంటారనే రాజకీయ లెక్కలతో ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయన్నారు. ఓటు హక్కును తొలగించడం ద్వారా కొన్ని వర్గాల ప్రజలను రెండో తరగతి పౌరులుగా మార్చే ప్రయత్నాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాహుల్‌గాంధీ నేతృత్వంలో సాగుతున్న 'జ్ఞానేశ్ గో బ్యాక్' ఉద్యమం దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు, ఓటు హక్కును కాపాడేందుకు దోహదపడుతుందని అన్నారు.

ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ.. బీజేపీ మాత్రమే గెలిచేలా ఎస్ఐఆర్ పేరుతో జ్ఞానేశ్‌కుమార్ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. కాగా, దేశంలో ఎన్నికల ప్రక్రియలో ఏదో జరిగిందనే ఆలోచన ప్రజల్లో మొదలైందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ అన్నారు. బీజేపీ గెలుపు రహస్యం ఎన్నికల్లో అవకతవకలేనని అందరికీ అర్థమైపోయిందన్నారు. నియంత దేశాల్లోనూ ఇంతటి దుర్భర పరిస్థితి లేదన్నారు. సుప్రీంకోర్టు తమ వాదనలు వినాలని, ఎస్ఐఆర్ పేరుతో జరిగిన అక్రమాలకు సంబంధించి తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ బలంగా ఉందనే ఉద్దేశంతోనే రాష్ట్రంలో 75 లక్షల ఓట్లను తొలగించే కుట్రకు తెరలేపారని ఆరోపించారు. సీఈసీ లేకపోతే మోదీకి 140 సీట్లు కూడా వచ్చేవి కావన్నారు.

# దొరికిపోతాననే భయంతో చంపేశాడు

**బొల్లారంలో చిన్నారి హత్య కేసును ఛేదించిన పోలీసులు..**

**24 గంటల్లో నిందితుడి అరెస్టు.. రిమాండు**

**ఏడుస్తూ, చేతులతో కొడుతుండడంతో అతడు పాపను హత్య చేశాడు**

**వెల్లడించిన మల్కాజిగిరి సీపీ సుమతి**

**పనివాళ్ల వివరాలు పోలీసులతో ధ్రువీకరించుకోవాలని సూచన**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఐదేళ్ల చిన్నారి హత్య కేసు నిందితుణ్ని 24 గంటల్లో అరెస్టు చేసి కోర్టుల హాజరుపరిచామని మల్కాజిగిరీ సీపీ సుమతి తెలిపారు. హైదరాబాద్‌లోని బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో.. కౌకూర్‌లోని విల్లా ఆర్కిడ్స్ గేటెడ్ కమ్యూనిటీలో నివాసం ఉంటున్న రిసెర్చ్ సైంటిస్ట్ మిల్టర్ ఫెర్నాండజ్ మోసెస్ (44) కుమార్తె ఆరెలియా (5) అలియాస్ మోనును నిందితుడు చీకటిగా ఉన్న సెల్లార్‌లోకి తీసుకెళ్లాడని, పాప భయంతో ఏడుస్తూ, చేతులతో నిందితుడి ముఖంపై కొట్టడం ప్రారంభించడంతో ఆమెను సముదాయించలేక, దొరికిపోతాననే భయంతో చంపేశాడని వివరించారు. సెల్లార్‌లో దొరికిన తాళ్లతో పాప కాళ్లు, చేతులు కట్టేసి, గొంతుకు ఉరిబిగించి హత్య చేశాడని.. తర్వాత అక్కడే పడి ఉన్న ఒక రాయిని పాప వీపునకు కట్టి పాడుబడ్డ నీళ్ల సంపులో పడేసి ఏమీ ఎరుగనట్లు వెళ్లిపోయాడని చెప్పారు. పాప తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అనంతరం.. ఎస్‌వోటీ, క్రైమ్స్, ఎస్‌బీ, టెక్నికల్, లా అండ్ ఆర్డర్ పోలీసులు కలిసి 10 బృందాలుగా ఏర్పడి సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలను జల్లెడ పట్టారని సీపీ తెలిపారు. కిడ్నాపర్ ఫోన్ నంబర్ ఆధారంగా వివరాలు సేకరించి దర్యాప్తు వేగవంతం చేశామని తెలిపారు. వందలాది, సీసీ ఫుటేజీలు, పరిశీలించిన పోలీసులు బాలిక గేటెడ్ కమ్యూనిటీ నుంచి బయటకు రాలేదని గుర్తించామని.. వెంటనే గేటెడ్ కమ్యూనిటీలోని అణువణువు గాలించగా.. క్లబ్‌హౌస్ సెల్లార్‌లోని నీటిగుంతలో బాలిక మృతదేహం కనిపించిందని చెప్పారు. వెంటనే టెక్నికల్, ఫోరెన్సిక్ బృందాలు అక్కడికి చేరుకొని ఆధారాలు సేకరించాయని.. ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత మరిన్ని విషయాలు తెలుస్తాయని సీపీ తెలిపారు.

### రెండువారాలకే పనిమానేసి..

బీహార్ నలంద జిల్లాకు చెందిన విక్రమ్ కుమార్ కౌకూర్‌లోని విల్లా ఆర్కిడ్స్ గేటెడ్ కమ్యూనిటీలో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 6 వరకూ (రెండు వారాలపాటు) సెక్యూరిటీ గార్డుగా పనిచేశాడు. ఆ గేటెడ్ కమ్యూనిటీలో చురుగ్గా తిరిగే చిన్నారి ఆరెలియాపై అతడి కన్ను పడింది. పాపను కిడ్నాప్ చేసి, వారి తల్లిదండ్రుల నుంచి డబ్బు వసూలు చేయాలని విక్రమ్ పథకం వేశాడు. పథకంలో భాగంగా ఈనెల 10న గేటెడ్ కమ్యూనిటీలో దసరా సందర్భంగా జరుగుతున్న పనులు చేసేందుకు వచ్చానంటూ గేటు వద్ద సెక్యూరిటీకి చెప్పి సాయంత్రం 6.40 గంటల ప్రాంతంలో లోపలికి వచ్చాడు. అక్కడ అతడికి ఆరెలియా కనిపించింది. ఆమెను మాటలతో మభ్యపెట్టి సెల్లార్‌లోకి తీసుకెళ్లాడు. ఆమెతో మంచిగా మాట్లాడి ఆమె తండ్రి, తాత ఫోన్ నంబర్ తెలుసుకున్నాడు. గతంలో అతడు సెక్యూరిటీ గార్డుగా పనిచేసి ఉండడంతో పాప అతణ్ని నమ్మి, అమాయకంగా వారి నంబర్లు ఇచ్చింది. అయితే, సెల్లార్‌లో చీకటిగా ఉండటం, అక్కడ ఇంకెవరూ లేకపోవడంతో భయపడి ఏడవడం మొదలుపెట్టింది. అడ్డుకున్న విక్రమ్ ముఖంపై కొడుతూ ఏడుస్తుండడంతో అతడు ఆమెను నిర్దాక్షిణ్యంగా చంపేశాడు. తర్వాత, ఏమీ తెలియనట్లు అక్కణ్నుంచీ బయటకెళ్లిపోయాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత.. పాప తాతకు ఫోన్ చేసి, ఆమెను కిడ్నాప్ చేశానని, రూ. 20లక్షలు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించాడు. డబ్బులు ఇస్తామని, పాపను చూపించాలని కోరినా చూపించలేదు. అప్పటికే రంగంలోకి దిగిన పోలీసుల తెల్లవారుజామున 4 గంటలకు సంపులో పాప మృతదేహాన్ని గుర్తించారు. అందరూ గుండెలుపగిలేలా రోదిస్తున్న సమయంలో విక్రమ్ మరోసారి ఫోన్‌చేసి.. "డబ్బులు ఇస్తారా? పాపను చంపేయాలా?" అంటూ బ్లాక్‌మెయిల్ చేశాడు. పోలీసులు ఆ ఫోన్‌కాల్ ఆధారంగా సాంకేతికతను వాడి నిందితుడు యూసఫ్‌గూడలో ఉన్నట్టు గుర్తించి ఆదివారం మధ్యాహ్నం అరెస్టు చేశారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు.

### పనివారితో భద్రం: సీపీ సుమతి

గేటెడ్ కమ్యూనిటీల్లో నివసించేవారు తమ వద్ద పనిచేస్తున్న సిబ్బంది, సెక్యూరిటీ, వాచ్‌మెన్‌లు, ఇంటి పనివారి వివరాలు తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని మల్కాజిగిరి సీపీ సుమతి సూచించారు. దీని కోసం పోలీసులు అందించే "మీ సురక్ష- డొమెస్టిక్ హెల్పర్స్ వెరిఫికేషన్" సేవను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గేటెడ్ కమ్యూనిటీ పూర్తిగా కవర్ అయ్యేలా అత్యాధునిక సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, పోలీసులతో అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు, నివాసితులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# దొరికింది దొరికినట్లు దిగమింగుతున్నారు

**దొరికింది దొరికినట్టు దిగమింగుతున్నడు..**
**రేవంత్ తీరుతో తెలంగాణకు తీవ్ర నష్టం**
**ముఖ్యమంత్రి అవినీతిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సంచలన ఆరోపణలు**
**ఆంధ్రా కంపెనీలకు ప్రజల సొమ్ము దోచిపెడ్తున్నడు**
**టెండర్లు వేయొద్దని సీఎంవో నుంచే చెప్తున్నరు**
**కాదని వేస్తే మా కంపెనీని డిస్‌క్వాలిఫై చేశారు**
**తక్కువ కోట్ టెండర్లు కాదని, ఎక్కువపై మక్కువ**
**రాష్ట్రం కోసం అప్పులు తెచ్చి ఇట్లా దోచుకుంటరా?**
**సింగరేణిని ఇట్లనే అవినీతిలో ముంచుతున్నరు**
**ఈ దోపిడీపై రాహుల్‌గాంధీకి ఫిర్యాదు చేస్తా..**
**రేడియల్ రోడ్లపై వదిలిపెట్ట! సుప్రీంకోర్టుకూ వెళ్తా**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చూస్తున్న శాఖలోనే రేడియల్ రోడ్లది అతి పెద్ద కుంభకోణం. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హెచ్‌ఎండీఏ, హైదరాబాద్ గ్రోత్ కారిడార్.. అన్నీ సీఎం శాఖకు సంబంధించినవే. సీఎం శాఖల పరిధిలోని జీహెచ్‌ఎంసీలోనే రూ.వేల కోట్లు దోపిడీ చేస్తే ఎలా? దొరికింది దొరికినట్టు దోచేస్తున్నరు. సీఎం రేవంత్ తీరు తెలంగాణ ప్రజలకు చాలా నష్టం..' అని మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తీవ్రస్థాయిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆయన ఓ యూట్యూబ్ చానల్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యాయి. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం మొదలు అన్ని స్థాయిల నేతలపై వస్తున్న అవినీతి ఆరోపణలకు రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు బలం చేకూర్చేలా ఉన్నాయి. ఆయ న ఇన్నాళ్లూ ప్రభుత్వం తీరును తప్పుబట్టినా.. నేరుగా సీఎం రేవంత్‌రెడ్డినే లక్ష్యంగా చేసుకొని అవినీతి ఆరోపణలు చేయడం ఇదే మొదటిసారి. దీంతో అధికార పార్టీలో, రాజకీయ వర్గాల్లో కలకలం రేగింది. టెండర్లలో భారీగా గోల్‌మాల్ జరుగుతున్నదని రాజగోపాల్‌రెడ్డి ఆరోపించారు. 'తెలంగాణ ప్రభుత్వానికి డబ్బులు మిగిలించేలా తక్కువ రేట్‌కు టెండర్లు వేస్తే నచ్చదు. ఎక్కువ రేట్‌కు వేసే వాడే కావాలి. వాళ్ల ద్వారా పైసలు సంపాదించుకోవాలి, తెలంగాణ ప్రజల సొమ్మును లూటీ చేయాలి. ఇది చాలా దుర్మార్గం, అన్యాయం కూడా. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేనైన నా కంపెనీనే తక్కువ రేటుకు వేస్తే డిస్‌క్వాలిఫై చేస్తారు. ఎక్కువ రేట్‌కు టెండర్లు వేసిన ఆంధ్రా కాంట్రాక్టర్ల కంపెనీలకు కట్టబెడుతారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం అప్పుగా తెచ్చిన సొమ్మును ఆంధ్రా కాంట్రాక్టర్లకు దోచిపెట్టడం కంటే దుర్మార్గం ఇంకేముంటుంది? మూడేండ్ల నుంచి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా ఇట్లనే చేస్తున్నది' అని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి నిధులకు బిల్లులు ఇవ్వమంటే మాత్రం డబ్బులు ఉండవని, ప్రభుత్వం అప్పు తెచ్చిన డబ్బులను రేడియల్ రోడ్ల పేరుతో ఎక్కువ రేట్లకు కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారని మండిపడ్డారు. 'ఇది మా కాంగ్రెస్ ప్రభుత్వం. నేను కాంగ్రెస్ ఎమ్మెల్యేను. అయినా సరే ఇట్లా దుర్మార్గం చేస్తున్నారు' అంటూ ఆవేదన వ్యక్తంచేశారు.

## మాకిస్తే రూ.650 కోట్లు మిగిలేవి

తాము వేసిన టెండర్‌తో ప్రభుత్వానికి రూ.650 కోట్లు మిగిలేవని రాజగోపాల్‌రెడ్డి తేల్చిచెప్పారు. 'బద్వేల్ నుంచి కొడంగల్ వరకు రేడియల్ రోడ్డులో మూడు ప్యాకేజీలకు కలిపి మా కొడుకు నిర్వహిస్తున్న సుశీ హైటెక్ సంస్థ ద్వారా రూ.650 కోట్ల తక్కువకు టెండర్ వేశాం. మాది ఫుల్ ఎక్స్‌పీరియన్స్ ఉన్న కంపెనీ. మేము వేసిన టెండర్‌లో చిన్న కౌంటర్ సైన్ లేదని రాత్రికి రాత్రి డిస్ క్వాలిఫై చేశారు. కేంద్రంలో కౌంటర్ సైన్ సిస్టమ్ ఉండదు. అయినా సరే మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలోని రీజినల్ ఆఫీసు నుంచే ఎస్ ఈ తరఫున కౌంటర్ సైన్ పత్రం సమర్పించాం. కానీ దాన్ని పట్టించుకోకుండా డిస్‌క్వాలిఫై చేస్తామన్నారు. దానికి కూడా మేము వెంటనే స్పందించి వాళ్లు అడిగిన సర్టిఫికెట్ కూ డా తెచ్చి ఇచ్చాం. అయినా సరే తెల్లారేసరికే మా కంపెనీని కావాలనే డిస్‌క్వాలిఫై చేశారు. ఆంధ్రా కంపెనీలైన నాగార్జున కన్‌స్ట్రక్షన్స్, బీవీఎస్ఆర్, జీకేసీలకు ఎక్కువ రేటుకు కాంట్రాక్టు అప్పజెప్పారు. దీనివల్ల తెలంగాణ ప్రజల సొమ్ము రూ.650 కోట్లు ఆంధ్రా కంపెనీలకు దోచిపెడుతున్నట్టే. ఇదే టెండర్ నిబంధనల ప్రకారం కాంట్రాక్టు మా సంస్థకు దక్కి ఉంటే రాష్ట్రానికి రూ.650 కోట్లు మిగిలేవి' అని వివరించారు. తమ కంపెనీ తొమ్మిది రాష్ట్రాల్లో కాంట్రాక్టులు చేస్తున్నదని చెప్పారు. దేశంలోనే ఎవరూ చేయని విధంగా అరుణాచల్‌ప్రదేశ్‌లో 252 కిలోమీటర్ల రోడ్డు పనులను పూర్తిచేశామని పేర్కొన్నారు. చైనా సరిహద్దులో, పర్వతాల మధ్య మన దేశ సైన్యం కోసం ఈ రోడ్డు నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తిచేశామని, పేరున్న కంపెనీలు కూడా వాటిని చేయలేకపోయాయని చెప్పారు. ఇలా తమ కంపెనీకి ఉన్న అనుభవం దేశంలో మరెవరికీ లేదని స్పష్టంచేశారు. 'మా కంపెనీ బద్వేల్ నుంచి కొడంగల్ రేడియల్ రోడ్డు వర్క్‌ను కండ్లు మూసుకుని చేయగలదు. మేము 20శాతం లెస్‌కు టెండర్ కోట్ చేశాం. కానీ మాకివ్వకుండా ప్రజల సొమ్ము ను, రాష్ట్రం కోసం అప్పు తెచ్చిన డబ్బును ఇట్లా ఆంధ్రా కాంట్రాక్టర్లకు దోచిపెట్టడం చాలా తప్పు. ఇది చాలా దుర్మార్గం' అని దుయ్యబట్టారు.

## 'వద్దు' అని సీఎం ఆఫీస్ నుంచే ఆదేశాలు

పనులకు ఎవరెవరు టెండర్లు వేయాలో? ఎవరు వేయొద్దో? సీఎం ఆఫీస్ నుంచే చెప్తున్నారని రాజగోపాల్‌రెడ్డి ఆరోపించారు. రెండేండ్ల క్రితం రేడియల్ రోడ్ల టెండర్లలో పాల్గొనవద్దని తమ కంపెనీకి చెప్పారని తెలిపారు. తమకు అన్ని అర్హతలు ఉన్నాయని చెప్పినా ముఖ్యమంత్రి పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఈసారి కూడా వేరేవాళ్లు టెండర్లు వేయవద్దని సీఎం ఆఫీస్ నుంచి ముందే అందరికీ చెప్పారని తెలిపారు. 'మాకు కూడా చెప్పారు. కానీ అన్ని అర్హతలున్న మేమెందుకు ఆగాలి? తెలంగాణ కంపెనీని ఆపడానికి వాళ్లెవరు? వాళ్లని కాదని టెండర్లు వేస్తే డిస్‌క్వాలిఫై చేస్తారా?' అని ప్రశ్నించారు. 'అన్ని అర్హతలు ఉన్న మాకు ఎక్కడైనా టెండర్ వేసుకునే హక్కు ఉన్నది. మేము దేశవ్యాప్తంగా కాంపిటీషన్‌లోనే టెండర్లు వేసి దక్కించుకుంటాం.

అన్ని అర్హతలున్న మాకు ఏ సీఎంతోనూ, ఏ ప్రభుత్వంతోనూ పని లేదు. మా కంపెనీకి అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్, మిజోరాం, మణిపూర్, నాగాలాండ్, జార్ఖండ్, మేఘాలయ, మహారాష్ట్ర ఇలా తొమ్మిది రా ష్ట్రాల్లో పనులు చేసిన అనుభవం ఉన్నది. అదేవిధంగా సొంత రాష్ట్రం తెలంగాణలోనూ టెండర్లు వేశాం. కాకపోతే ఇక్కడ వాళ్లకు ఇష్టం లేనందునే డిస్‌క్వాలిఫై చేస్తున్నారు' అని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా బద్వేల్–కొడంగల్ రేడియల్ రోడ్డులో ప్రైస్‌బిడ్ ఓపెన్ చేసి రూ.650 కోట్లు ప్రభుత్వానికి మిగిలించాల్సిందేనని డిమాండ్ చేశారు. న్యాయం కోసం ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించామని వెల్లడించారు. వాళ్లు తప్పు చేశారు కాబట్టే.. రూ.ఐదు కోట్లు పెట్టి ముకుల్ రోహ్తగి వంటి బలమైన లాయర్‌ను పెట్టుకున్నారని చెప్పారు. ధర్మం తమ వైపు ఉన్నదని, అవసరమైతే సుప్రీంకోర్టు వరకైనా వెళ్తామని స్పష్టంచేశారు. 'నేను కాంగ్రెస్ ఎమ్మెల్యేను, కాంగ్రెస్‌లో ఉంటూనే ఇట్లాంటి దోపిడీపై ప్రశ్నిస్తా. ఇది మంచి పద్ధతి కాదని రాహుల్‌గాంధీకి కూడా చెప్తా' అని హెచ్చరించారు.

## మూతపడే స్థితిలో సింగరేణి

'సింగరేణి కూడా మొత్తం అవినీతిలో కూరుకుపోయింది. ప్రభుత్వ పెద్దల రూ. వేల కోట్ల అవినీతితో సంస్థ మూతపడేలా ఉన్నది' అని రాజగోపాల్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. దొరికింది దొరికినట్టే దోచుకుంటున్నారని, విపరీతమైన అవినీతి చేస్తున్నారని, దీన్ని నిర్మూలించకపోతే రాష్ట్రం అప్పుల్లోంచి బయటకు రాదని స్పష్టంచేశారు. 'పైస్థాయిలో ఇలా లక్షల కోట్లు దోచుకుంటే ఉద్యోగుల జీతాలకు, పెన్షనర్ల నగదు చెల్లింపులకు ఇబ్బందులు తప్పవు' అని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, ప్ర భుత్వ బడులు లేవు, ఆసుపత్రులు సరిగా లేవు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లే దు.. ఇట్లా చేయాల్సినవి చాలా ఉన్నాయని వివరించారు. 'ప్రభుత్వం ప్రజల కోసం పనిచేయాలి తప్ప.. ఇలా దోచుకోవడమే లక్ష్యమైతే ఎలా?' అని ప్రశ్నించారు.

# అన్నదాత ఆందోళనలపై రేవంత్ ప్రభుత్వం మొద్దునిద్ర

**రైతుల ఇక్కట్లు గాలికొదిలేసి సీఎం చక్కర్లు**
**పంటలు ఎండిపోయి సబ్‌స్టేషన్లు, రోడ్లపై ధర్నా చేస్తుంటే ఏ మాత్రం పట్టదా?**
**ఎల్‌నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు, సంస్థలు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం మొద్దునిద్ర**
**సర్కార్ పై బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ మండిపాటు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సాగునీరు, కరెంట్ అందక పంటలు ఎండిపోయి రైతులు సబ్‌స్టేషన్ల వద్ద, రోడ్లపై ఆందోళనలు చేస్తుంటే వారికి భరోసా ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి, మంత్రులు మాత్రం ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. అసలు రైతులంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బాధ్యతలేకుండా పోయిందని ధ్వజమెత్తారు. ఎల్‌నినో ప్రభావంపై తొమ్మిది నెలలుగా ప్రపంచ శాస్త్రవేత్తలు, భారత ప్రభుత్వ సంస్థలు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం మొద్దునిద్ర పోతున్నదని దుయ్యబట్టారు. వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రైతులకు పరిష్కారం చూపడంలోనూ సర్కార్ సీరియస్‌గా పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ భవన్‌లో సోమవారం పార్టీ నేతలతో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కరువు, ఎల్‌నినో పరిస్థితులుంటే పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. జూరాల నుంచి నీళ్లు తీసుకున్నారని రైతులపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టిన ప్రభుత్వం.. బీర్ల ఉత్పత్తికి నీళ్లు ఇస్తున్న వారిపై ఎందుకు కేసులు పెట్టడం లేదని ప్రశ్నించారు.

## ప్రభుత్వానికి బాధ్యత లేదా?

'మొన్న ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశం ఉంటుందని పొంగులేటి చెప్పారు. సీరియస్‌గా మాట్లాడతాం అన్నారు. కానీ, నిన్న ముఖ్యమంత్రి గోవా వెళ్లారు. మంత్రులు ఢిల్లీ వెళ్లారు. పొంగులేటి మాటలు తుస్సు అయ్యాయి. వ్యవసాయ శాఖ అధికారులు రైతులందరూ రావాలని పిలిచారు. ఆ తర్వాత టెక్నికల్ సెషన్ అన్నారు. ఆ తర్వాత సీఎస్, ఆ తర్వాత డిప్యూటీ సీఎం మాట్లాడుతారని చెప్పారు. ఇంత తీవ్రమైన సమస్యపై ప్రభుత్వానికి ఉన్న బాధ్యత ఇదేనా? క్యాబినెట్ సమావేశం లేదు.. వీడియో కాన్ఫరెన్స్ కూడా సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి. రైతులన్నా, రాష్ట్రమన్నా ఈ ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉన్నదో అర్థమవుతున్నది' అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## పంటలు వేయకుంటే రైతులెలా బతకాలి?

పంటలు వేయొద్దంటూ లీకులు ఇప్పించి వార్తలు రాయిస్తున్నారని, రైతులు పంటలు వేయకపోతే ఎలా బతకాలని హరీశ్‌రావు నిలదీశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు వలసపోయిన కూలీలు సొంతూళ్లకు తిరిగి వచ్చారని, కాంగ్రెస్ పాలనలో వారు మళ్లీ వలసపోయే పరిస్థితి దాపురించిందని, ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా? అని ప్రశ్నించారు.

## పార్టీ ప్రయోజనాలే ముఖ్యమా?

క్యాబినెట్ సమావేశం నిర్వహించి పంట సాగు విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకోలేరా? రైతుల సమస్యల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని ఢిల్లీకి వెళ్లారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సీఎం ఢిల్లీలో ఉంటే కనీసం వీడియో కాన్ఫరెన్స్ లోనైనా పాల్గొనలేరా? అని నిలదీశారు. రైతులకు భద్రత, భరోసా కల్పించాల్సిన ఈ ప్రభుత్వం వారిని భయపెడుతున్నదని, ఈ రెండు బాధ్యతల్లోనూ పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. బొగ్గు కొరతకు, విద్యుత్తు కోతలకు కాంగ్రెస్ నిర్లక్ష్యమే కారణమని ఆగ్రహం వ్యక్తంచేశారు. బొగ్గు కొరతకు ఎల్‌నినోకు సంబంధం ఏమిటి? నైని బొగ్గును తీసుకొచ్చి ముందుగానే నిల్వలు ఎందుకు ఏర్పాటు చేసుకోలేదు? అని ప్రశ్నించారు.

## పాలమూరు ద్రోహి రేవంత్

ఇక్కడ నీళ్లున్నా మోటర్లు నడుపలేని రేవంత్‌రెడ్డి.. చంద్రబాబు కోసం మాత్రం 700 కిలోమీటర్ల దూరంలోని కుప్పానికి కృష్ణా జలాలను తరలిస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. పాలమూరు ప్రజలకు నీళ్లు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అందుకే రేవంత్‌రెడ్డి పాలమూరు ద్రోహిగా మిగిలిపోతున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ట్రయల్ రన్ చేసిన ప్రాజెక్టుల రిజర్వాయర్లను మూడేండ్లయినా ఎందుకు నింపలేకపోతున్నారని ప్రశ్నించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని మండిపడ్డారు. కల్వకుర్తిలో ఐదు మోటర్లను 24గంటలు నడిపితే పాలమూరులో సగం ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయవచ్చని చెప్పారు. సింగూరు ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలతోపాటు హైదరాబాద్‌కు నీటిని అం దించే కీలకమైన సింగూరు ప్రాజెక్టు ఖాళీగా ఉన్నదని మండిపడ్డారు. మరమ్మతులు చేయడంలో ఎందుకు విఫలమయ్యారు? బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

## నీటి దుర్వినియోగంపై చర్యలేవి?

ఎండిపోతున్న పంటలను కాపాడుకునేందుకు జూరాల గేట్లు తెరిచిన 14మంది రైతులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారని హరీశ్‌రావు విమర్శించారు. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు?' అని నిలదీశారు. సమావేశంలో ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, సంజయ్, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, దూదిమెట్ల బాలరాజు, అల్లిపురం వెంకటేశ్వర్‌రెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కిశోర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ది బిన్ లాడెన్ జాతి

**ఆ పార్టీకి సరిపోయేది రాముడు కాదు లాడెన్**
**ఓట్ల తొలగింపుపై పొన్నం సవాల్‌కు సిద్ధం**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీది రాక్షస జాతి అని... ఆపార్టీకి సరిపోయేది శ్రీరాముడు కాదని, బిన్‌లాడెన్ అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. "గోవాలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీని 'రావణుడు' అని.. కాంగ్రెస్‌ను 'రాముడు' అని పేర్కొనడం ఆయన అవివేకానికి పరాకాష్ట.. రాక్షస ప్రవృత్తి ఎవరిదో చరిత్ర చూస్తే తెలుస్తుంది.. ఎమర్జెన్సీ విధించి, అరాచకాలు సృష్టించింది, రాముడి ఉనికినే ప్రశ్నించి రామాలయ నిర్మాణానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో అఫిడవిట్లు దాఖలు చేసింది కాంగ్రెస్ కాదా?.. అయోధ్య రామాలయంలో ప్రాణప్రతిష్ఠ జరిగితే రాహుల్, రేవంత్ రెడ్డి హాజరు కాలేదు... రాముడు ధనికుల, శివుడు పేదల దేవుళ్లంటూ దైవానికే వర్గ విభజన తెచ్చిన చరిత్ర కాంగ్రెస్ నేతలది.. ముస్లిం ఈజ్ కాంగ్రెస్.. కాంగ్రెస్ ఈజ్ ముస్లిం అని చెప్పే రేవంత్‌రెడ్డికి శ్రీరాముడి పేరు ఎత్తే అర్హతే లేదు.." అని స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో ఉండి రాముడి గురించి మాట్లాడితే మజ్లిస్ వాళ్ల మనసులు నొచ్చుకుంటాయన్న భయంతోనే.. సీఎం గోవాకు వెళ్లి రాముడి పేరుతో రాజకీయ నాటకాలు ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. కాగా ఓట్లు తొలగించారంటూ మంత్రి పొన్నం విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. ' రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం వద్దకు వస్తాను. ఓట్లు తొలగించారని చెబుతున్న పది మందిని తీసుకురండి. వారి వివరాలను కంప్యూటర్లలో చెక్ చేద్దాం.. అర్హుల ఓటు తొలగించినట్లు నిరూపించండి' అని రాంచందర్‌రావు పొన్నంకు సూచించారు.

## రాజ్యాంగ వ్యవస్థలపై కాంగ్రెస్, 'ఇండీ' కూటమి ముప్పేట దాడి: లక్ష్మణ్

రాజ్యాంగ వ్యవస్థలపై కాంగ్రెస్, 'ఇండీ' కూటమి ముప్పేట దాడి చేస్తున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఆరోపించారు. సుప్రీంకోర్టు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సమర్థించినప్పటికీ, 42 మంది విశ్రాంత న్యాయమూర్తులు బహిరంగ లేఖ ద్వారా నిరాధార 'ఓట్ చోరీ' ఆరోపణలను తప్పుపట్టినప్పటికీ కాంగ్రెస్ తీరు మారలేదని విమర్శించారు. రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే సర్‌పై బహిరంగ చర్చకు రావాలన్నారు.

# జేఎన్‌టీయూ వీసీ క్వార్టర్లను బార్‌లా మార్చారు

**వీసీ భార్య నాపై చేసిన ఫిర్యాదును తీవ్రంగా ఖండిస్తున్నా..**
**ఆయనపై సమగ్ర విచారణ జరపాలి**
**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి తన క్వార్టర్లను బార్‌లా మార్చారని, ఆయన దుందుడుకు వ్యవహారశైలి, అవినీతి, అక్రమాలకు సంబంధించి ఆరోపణలు పెరిగాయని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి విమర్శించారు. ఆయనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలికితీయాలని డిమాండ్ చేశారు. జేఎన్‌టీయూ వీసీ భార్య సుజనారెడ్డి కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో తనపై చేసిన ఫిర్యాదును తీవ్రంగా ఖండిస్తున్నట్టు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో సుజనా చేసిన ఫిర్యాదు అవాస్తవమని, ఆమె ఎవరో తనకు తెలియదని, ఎప్పుడూ చూడలేదని, ఆమెతో మాట్లాడలేదని స్పష్టం చేశారు. కాగా తమ వీజేఐటీ నుంచి వీసీని కలిసేందుకు వెళ్లిన మహిళా ప్రొఫెసర్లను దూషించడానికి కారణాలేమిటని వీసీకి ఫోన్ చేసి ప్రశ్నించానని అన్నారు. దానికి ఆయన స్పందిస్తూ తప్పు జరిగిందంటూ.. క్షమాపణ కూడా చెప్పారని, ప్రస్తుతం తిరుపతిలో ఉన్నానని తిరిగి రాగానే ఇదే విషయంపై క్షమాపణ లేఖ ఇస్తాన ని అన్నారని, ఇదే జరిగిన వాస్తవమని తెలిపారు. అయితే క్షమాపణ లేఖ రాకపోవడంతో ఆయనపై మహిళా ప్రొఫెసర్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఆ ఫిర్యాదుకు సంబంధించి సమాచారాన్ని పోలీసులకు సరిగా ఇవ్వకుండా.. ఆయన భార్యతో తనపై ఫిర్యాదు చేయించారని పేర్కొన్నారు. మహిళా ప్రొఫెసర్ల పట్ల వ్యవహరించిన తీరుకు ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని పల్లా డిమాండ్ చేశారు.

# మహిళలు, బహుజనుల కోసం పనిచేస్తా: కవిత

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఎన్నికలు, ఇతర సందర్భాల్లో ఇతర రాజకీయ పార్టీల తీరు ఎలా ఉన్నా.. తమ పార్టీలో మాత్రం రిజర్వేషన్లతో సంబంధం లేకుండా మహిళలకు 50 శాతం సీట్లను కేటాయిస్తామని తెలంగాణ రక్షణసేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. సోమవారం, పార్టీ కార్యాలయంలో మహిళా నాయకులతో కలిసి 'తెలంగాణ అస్తిత్వ పతాక బతుకమ్మ' వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బతుకమ్మ పాటలు పాడుతూ అందరితో కలిసి వేడుకలో పాల్గొన్నారు. రాజకీయ రంగంలో మహిళా నాయకత్వాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని, మహిళలు, బహుజనుల కోసం పాటు పడుతున్న తనను ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

# ఫార్ములా-ఈ కేసు నుంచి నా పేరు తొలగించండి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఫార్ములా–ఈ కార్ రేసు వ్యవహారంలో ఏసీబీ దాఖలుచేసిన కేసు నుంచి తన పేరును తొలగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. బీఎన్ఎస్ సెక్షన్ 262 (1) కింద నాంపల్లిలోని ఏసీబీ న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. దీనిని విచారించిన కోర్టు, కౌంటర్ దాఖలు చేయాలని కేసు దర్యాప్తు అధికారిని ఆదేశించి.. తదుపరి విచారణను ఈ నెల 30వ తేదీకి వాయిదా వేసింది. 2024 డిసెంబరులో నమోదు చేసిన ఈ కేసులో ఇప్పటివరకు తనకు వ్యతిరేకంగా దర్యాప్తు అధికారులు ఎలాంటి ఆధారాలు కోర్టుకు సమర్పించలేదని, ఇది పూర్తిగా రాజకీయ దుర్దేశంతో పెట్టిన అక్రమ కేసు అని డిశ్చార్జ్ పిటిషన్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. దాదాపు రెండేళ్లు గడుస్తున్నా ఈ కేసులో ఎలాంటి పురోగతి లేనందున తక్షణమే ఏ1గా ఉన్న తన పేరును తొలగించాలని కోరారు.

# తప్పుకోని తప్పొప్పుకో

తప్పు ఒప్పుకొని అప్రూవర్‌గా మారు!
మీరు ఇక సీఈసీగా ఉండలేరు
మీరు చేసిన తప్పుల వెనుక
మాస్టర్మైండ్ వేరే ఉన్నారని తెలుసు
మా ఉద్యమం శివతాండవం..
నెలలు, ఏళ్లయినా కొనసాగిస్తాం
ప్రస్తుత పోరాటాలన్నింటి లక్ష్యం
దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటమే
మోదీ సర్కారులోని 200 మంది
అధికారులు మాతో టచ్‌లో ఉన్నారు
మీడియా సమావేశంలో కాంగ్రెస్
అగ్రనేత రాహుల్ గాంధీ
కాన్‌స్టిట్యూషన్ క్లబ్ నుంచి
సుప్రీంకోర్టు దాకా విపక్షాల ర్యాలీ



**న్యూఢిల్లీ :** తన పదవికి వెంటనే రాజీనామా చేసి, అప్రూవర్గా మారిపోవాలని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్కు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్గాంధీ సూచించారు. జానేశ్కు మార్ తన పదవికి రాజీనామా చేసేవరకూ తమ ఉద్యమం కొనసాగిస్తామని.. అది నెల లైనా, ఏళ్లయినా వెనక్కు తగ్గేదే లేదని స్పష్టంచేశారు. తప్పు చేశానన్న భావనతో సీఈసీకి రాత్రి పూట నిద్రకూడా పట్టడం లేదని అన్నారు. జ్ఞానేశ్ కుమార్ తనకు సందేశాలు పంపుతున్నా రని చెప్పారు. సోమవారం ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. 'జ్ఞానేశుక్మా ర్ నుంచి నాకు సందేశాలు వస్తున్నాయి. ఆయ నకు నేను స్పష్టంగా చెప్తున్నా.. మీరు వెంటనే సీఈసీ పదవికి రాజీనామా చేసి, అప్రూవర్గా మారిపోండి. మీరు ఇక ఎంతమాత్రమూఆ పదవిలో కొనసాగలేరు. మీరు తప్పులు చేశారు.. కానీ, వాటి వెనుక మాస్టర్ మైండ్ మీరు కాదని మాకు తెలుసు. రాజీనామా చేస్తే మిమ్మల్ని క్షమిస్తాం. మీపై ఉన్న ఒత్తిడిని అర్థం చేసుకుంటాం. మాకు మీ గురించి సమాచారం ఉంది. మీ గతం మాకు తెలుసు. మీ అవినీతి గురించి మాకు తెలుసు. మేము వేచి చూస్తున్నాం' అని రాహుల్ గాంధీ అన్నారు. దాదాపు 200 మంది ప్రభుత్వోద్యో గులు, ఈడీ, సీబీఐ, విదేశాంగ శాఖల అధికారులు తమకు సమాచారం ఇస్తున్నారని చెప్పారు.

### ఈ ఉద్యమం శివతాండవం..

దేశాన్ని కాపాడేందుకు ఎన్నిరోజులైనా ఉద్యమం కొనసాగిస్తామని రాహుల్గాంధీ అన్నారు. 'మా పోరాటం శివతాండవం... శివుడి పెళ్లి బారాత్... ఈ బారాత్లోకి ఎవరైనా వచ్చి చేరొచ్చు.. దేశప్రజలంద రికీ విజ్ఞప్తి చేస్తున్నా.. మీరు ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొనే పరిస్థితి లేకుంటే.. మీరు ఉన్నచోటి నుంచే మాకు మద్దతు తెలపండి. ఈ ఉద్యమం రాహుల్ గాంధీ కోసమో.. మోదీ కోసమో కాదు.. దేశాన్ని కాపాడటానికి... రాజ్యాంగాన్ని కాపాడటానికి.. ఈ పని ఒకటి రెండు రోజుల్లో అయ్యేది కాదు. నెలలు, సంవత్సరాలైనా పట్టొచ్చు..ఇందులో విజయం సాధిం చేవరకు పోరాడుతూనే ఉంటాం' అని స్పష్టంచే శారు. 'మోదీకే కాదు.. ఈ దేశం ఎవరికీ భయపడదు. ఇప్పుడు ఎవరు, ఏ రూపంలో పోరాటం చేస్తున్నా.. వాటన్నింటి లక్ష్యం ఒక్కటే.. ఈ దేశాన్ని కాపాడటమే. రాజ్యాంగ ఔన్నత్యాన్ని తిరిగి నిలబెట్టే వరకు.. సీఈసీ దిగిపోయేవరకు.. ఎన్నికల వ్యవస్థను సంస్కరించేవరకు ఈ దేశ యువత పోరాటాన్ని ఆపరు' అని రాహుల్ అన్నారు.

### సీజేఐ రాజీనామా చేయాలి: కేరళ పీసీసీ

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ కేరళ విభాగం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమ వారం ఎక్స్లో పోస్టు పెట్టింది. ఎస్ఐఆర్కు వ్యతిరే కంగా జరుగుతున్న నిరసనలపై ఇటీవల సీజేఐ స్పందిస్తూ.. శాంతిభద్రతల అంశం తన పరిధిలోనిది కాదని అన్నారు. ఈ ప్రకటనపై కాంగ్రెస్ మండిప డింది. 'ప్రియమైన సూర్యకాంత్– శాంతిభద్రతల అంశం మీ పరిధిలోనిది కాకపోతే వెంటనే రాజీనామా చేయండి. శాంతిభద్రతలు కాపాడే మరో వ్యక్తితో ఆ పోస్టును భర్తీ చేస్తాం' అని పేర్కొంది. ఈ ప్రకటనపై బీజేపీ మండిపడింది. 'సీజేఐని కాంగ్రెస్ బెదిరిస్తోంది. రాజ్యాంగంకంటే గాంధీ వాద్రా పరివార్ ఉన్నతమైన దని భావిస్తోంది' అని బీజేపీ నేత ప్రదీప్ భండారీ ఆరోపించారు. విమర్శలు తీవ్రం కావటంతో తన పోస్టును కేరళ పీసీసీ తొలగించింది.

### సుప్రీంకోర్టు వరకు భారీ ర్యాలీ

సీఈసీ, ఎస్ఐఆర్కు వ్యతిరేకంగా రాహుల్గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి నేతలు సోమ వారం కాన్స్టిట్యూషన్ క్లబ్ నుంచి సుప్రీంకోర్టు వరకు వేలాది మందితో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, ప్రియాంకగాంధీతో పాటు సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేశ్, టీఎంసీ(మమత) అధి నేత్రి మమతా బెనర్జీ, సీపీఐ నేత డీ రాజా, సీపీఎం నేత ఎంఏ బేబీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, ఎన్సీపీ(ఎస్పీ) నేత సుప్రియా సూలే, శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్, సీపీఐఎంఎల్ నేత దీపాంకర్ భట్టాచార్య, ఐయూఎంఎల్ నేత ఈటీ మహమ్మద్ బషీర్, తెలంగాణ, కేరళ, కర్ణాటక సీఎంలు రేవంత్రెడ్డి, సతీశన్, డీకే శివకుమార్ తదిత రులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. నేహా బోరా వంటి అనేక మంది యువ నిరసనకారులు. యోగేంద్ర యాదవ్ వంటి సామాజిక కార్యకర్తలు కూడా ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ ర్యాలీని భగవాన్దాస్ రోడ్లో పోలీసులు అడ్డుకున్నారు. అయినా ఆగకుండా నిరసనకారులు ముందుకు వెళ్లారు. సుప్రీంకోర్టు వరకు వెళ్లిన ప్రతిపక్ష నేతలు.. ఎన్నికల సంఘంపై సుప్రీంకోర్టులో పిటిషన్ సమర్పించారు.

# నిరసనల వేదికల నుంచి జంతర్ మంతర్ అవుట్

దశాబ్దాల ప్రదర్శన వేదికను
తొలగించిన ఢిల్లీ పోలీసులు
సీజేపీ, విపక్షాల ఆందోళనలతోనే?..
ప్రత్యామ్నాయంగా 3 ప్రాంతాల ఎంపిక
ఇకపై రామ్లీలా మైదానం, సీబీడీ గ్రౌండ్,
బురారీ గ్రౌండ్లోనే నిరసనలు
కాక్రోచ్ జనతా పార్టీ, కాంగ్రెస్ ఆగ్రహం..
నేడు ఢిల్లీ హైకోర్టు విచారణ
మరో నెలదాకా పారామిలిటరీ నీడలో ఢిల్లీ..
20 వేల మంది మోహరింపు




**న్యూఢిల్లీ :** దేశ రాజధానిలోని జంత ర్మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) మరో సారి 'శాంతియుత' నిరసనలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు దానిని నిరసన ప్రాంతంగా తొలగించారు. మూడు దశాబ్దాలకు పైగా నిరసనలు, ప్రదర్శనలకు వేదికగా కొనసాగుతున్న జంతర్ మంతర్లో ఇకపై నిరసనలకు అవకాశం లేదని ప్రకటించారు. ప్రత్యామ్నాయంగా రామ్లీలా మైదానం, సీబీడీ గ్రౌండ్, బురారీ గ్రౌండ్లలో నిరస నలు చేపట్టుకోవాలని సూచించారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నిర్ణ యంపై సీజేపీ, కాంగ్రెస్ పార్టీ మండిపడ్డాయి. ఈ ఏకపక్ష నిర్ణయాన్ని ఆమోదించేది లేదని సీజేపీ పేర్కొనగా... ప్రజాస్వామ్యమంటే ప్రధాని మోదీ. హోం మంత్రి అమిత్షాకు లెక్కలేదని కాంగ్రెస్ ధ్వజమెత్తింది. నీట్ పేపర్ లీకులకు బాధ్యత వహించి కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీ నామా చేయాలంటూ ఈ ఏడాది జూన్ 6 నుంచి జూలై 25 వరకు సీజేపీ జంతర్మంతర్ వద్ద ఆందోళన నిర్వహించిన సంగతి తెలిసిందే. సీఈసీ జానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్తో ఈ నెల 10న కూడా సీజేపీ జంతర్ మంతర్ వద్ద నిరసనకు పిలు పునిచ్చింది. అయితే పోలీసులు దానిని అణచివే శారు. ఈ నేపథ్యంలో జంతర్మంతర్ వద్ద మరో సారి శాంతియుత నిరసనకు అనుమతిం చాలని.. తేదీలు సూచించాలని సౌరవ్ దాస్ నేతృత్వంలోని సీజేపీ బృందం సోమవారం పార్లమెంటు స్ట్రీట్ పోలీసులను కోరింది. అయితే జంతర్మంతరన్ను నిరసన వేదికల జాబితా నుంచి డీనోటిఫై చేస్తూ ఢిల్లీ పోలీసు కమిషనర్ అనురాగ్ కుమార్ ఆదివారమే ఆదేశాలిచ్చారు. కేంద్ర హోం శాఖ ఏర్పాటుచేసిన కమిటీ సిఫారసుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు.

### జంతర్ మంతర్ నుంచి అవెంత దూరం?

సెంట్రల్ ఢిల్లీలోని రామ్లీలా మైదానం జంతర్ మంతరకు 3 కిలోమీటర్ల దూరంలో, సీబీడీ గ్రౌండ్ (తూర్పు ఢిల్లీ) 13.5కిమీ, బురారీ గ్రౌండ్ (ఉత్తర ఢిల్లీ) 44కిమీ దూరాన ఉంటాయి. మరోవైపు.. జంతరమంతరన్ను నిరసన ప్రదేశంగా తొలగించడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ప్రదర్శనలకు ప్రత్యామ్నాయ స్థలాన్ని పోలీసులు చూపలేదని పిటిషనర్ ఆరోపించారు. దీనిని అత్యవ సరంగా విచారించేందుకు కోర్టు నిరాకరించింది. మంగళవారం విచారణ చేపడతామని వెల్లడించింది. ఢిల్లీలో నిరసనలపై దాఖలైన పిటిషన్ ను కూడా మంగళవారమే విచారిస్తామని తెలిపింది. ఈ 'అంశం ఇప్పటికే సుప్రీంకోర్టు ముందుందని గుర్తుచే సింది. ఇదిలా ఉండగా, ఢిల్లీ రామ్లీలా మైదానాన్ని నిరసనలకు వేదికగా ఎంపిక చేయడాన్ని వ్యాపార, రవాణా సంస్థలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పాత ఢిల్లీలోని ప్రధాన హోల్సేల్ మార్కెట్లన్నీ ఇక్కడికి దగ్గర్లోనే ఉన్నాయని.. ఇక్కడ నిరసనలు చేపడితే వ్యాపారాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. జంతరంతర్ను నిరసనల వేదికగా తొలగించడాన్ని చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) స్వాగతించింది. గత వారమే దీనిపై ప్రధాని మోదీకి లేఖ రాశామని తెలిపింది.

### మరో నెల పాటు పారామిలిటరీ నీడలో ఢిల్లీ

దేశ రాజధానిలో 20 వేల మంది పారామిలి టరీ జవాన్ల మోహరింపును మరో నెలపాటు కొన సాగించాలని కేంద్రం నిర్ణయించింది. పండుగల చివే సీజన్ కావడంతో ఢిల్లీ మార్కెట్లు, ఇతర బహి రంగ ప్రదేశాల్లో జనసమూహం పెరిగే అవకాశ ముందని.. అదీగాక సీజేపీ, విపక్షాలు సీఈసీ జ్ఞానేశ్కుమార్కు వ్యతిరేకంగా నిరసనలు కొనసా గిస్తున్నందున.. వేల మంది ఢిల్లీ పోలీసులకు తోడు పారామిలిటరీ బలగాలను కూడా కొనసా గించాలని నిశ్చయించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఢిల్లీ సరిహద్దులు, రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినళ్లు, ఇతర సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. పెద్దఎత్తున వాహన తనిఖీలు, హోటళ్లు, గెస్ట్హౌస్లు, లాడ్జీలు, దర్మశాలల్లో సోదాలు జరుగుతున్నాయి.

### దేశమంతా జంతర్‌మంతర్‌గా మారుతుంది

#### సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే హెచ్చరిక

ఢిల్లీ పోలీసులు తనను నిర్బం ధించిన సమయంలో తనతో పాటు, తన కుటుంబాన్ని మానసికంగా వేధించారని సీజేపీ వ్యవస్థాపకుడు. అభిజీత్ దీప్కే విమర్శించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ను నిరసనల వేదికగా తొలగించడంపై తీవ్రంగా స్పందించారు. రేపు ప్రజాస్వామ్యాన్ని సైతం ఇదే మాదిరి ప్రధాని మోదీ తొలగిస్తారని విమర్శించారు. నాయనమ్మ అంత్యక్రియల కోసం మహారాష్ట్రలోని తన స్వగ్రామం పింప్రికి ఆదివారం వెళ్లిన దీప్కే, సోమవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. "నిరసనల స్థలంగా జంతర్ మంతర్ను తొలగించారు. ఇప్పుడు యావత్ దేశం జంతర్ మంతర్గా మారుతుంది' అని దీప్కే హెచ్చరిం చారు. అక్టోబర్ 10న ఢిల్లీ విమానాశ్రయంలో విమానం నుంచి తనను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. తాను ఎక్కడ ఉన్నదీ కుటుంబ సభ్యులకు, న్యాయవాదులకు తెలియకుండా చేశారన్నారు. "నాయనమ్మ మరణవార్త చెప్పిన తర్వాత తెల్లవారుజామున 3.30 గంటలకు అరెస్ట్ పత్రాలను తీసుకొచ్చి సంతకం చేయాలని అడిగారు. చాలా కాలం పాటు జైలులో ఉండాల్సి వస్తుందని నా తల్లిదండ్రులతో చెప్పమన్నారు. నాయనమ్మ పోయిన శోకంలో ఉన్న తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేయ డమే వారి ఉద్దేశం. ఇవన్నీ మానసిక వేధింపులే" అని ఢిల్లీ పోలీసుల తీరును దీప్కే తప్పుబట్టారు. నాయనమ్మ మరణవార్తను తెలియజేసి, ప్రయాణ సదుపాయాన్ని ఆఫర్ చేసినట్లు చెబుతున్న వీడియోను పోలీసులు విడు దల చేయడంపైనా దీప్కే స్పందించారు. పోలీసులు ఎడిట్ చేసిన వీడియోను తమకు అనుకూలంగా చూపిం చారని ఆరోపించారు. పూర్తి వీడియోను విడుదల చేయా లని డిమాండ్ చేశారు.

సుప్రీం పరిధిలో ఉన్న అంశంపై భేటీ

# అధికారాల విభజన సూత్రానికి విరుద్ధం

మీ లేఖలో ప్రస్తావించిన అంశాలపై చర్యలు
తీసుకోవడానికి సుప్రీంకు అధికారాలు లేవు
మీరేం చెప్పదల్చుకున్నా కోర్టుకు చెప్పండి
నేరుగా లేదా ఆన్లైన్లో పిటిషన్ వేయండి
రాహుల్, ఖర్గేలకు రాసిన లేఖలో సీజేఐ
ఫారం-6పై ఇంకా నిర్ణయం తీసుకోలేదు
ఆమోదించలేదు, తిరస్కరించలేదు: సుప్రీం

**న్యూఢిల్లీ:** సుప్రీం కోర్టులో పెండింగ్లో ఉన్న అంశాలపై సమావేశమై చర్చించడం రాజ్యాంగం ప్రవచించిన అధికారాల విభజన సూత్రాన్ని ఉల్లంఘించడమే అవుతుందని.. అది నైతికతకు, న్యాయపర మైన ఔచిత్యానికి విరుద్ధమని విపక్ష నేతలు రాహుల్గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు రాసిన లేఖలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. సీఈసీ జ్ఞానేశ్ రాజీనామా, 'సర్' ప్రక్రియ నిలిపివేతపై చీఫ్ జస్టిస్కు వినతిపత్రం అందజేయాలని ఇండి కూటమి నేతలు భావించగా.. వారి విజ్ఞప్తిని సీజేఐ తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు వారికి ఆయన ఒక లేఖ రాశారు. వారు ఏం చెప్పదలచుకున్నా నేరుగా (భౌతి కంగా)గానీ, ఆన్లైన్ ద్వారాగానీ కోర్టులో పిటిషన్ వేయాలని సూచిం చారు. విపక్ష నేతల లేఖలో ప్రస్తావించిన అంశాలపై చర్యలు తీసుకోవ డానికి.. రాజ్యాంగం ప్రకారం సుప్రీంకోర్టుకు ఎలాంటి పరిపాలనపరమైన అధికారాలూ ఉండవనే విషయాన్ని సీజేఐ వారికి గుర్తుచేశారు. దేశ పౌరులపై ప్రభావం చూపే సమస్యల తీవ్రతను న్యాయపరంగా పరిశీలిం చాల్సిన బాధ్యత తమపై ఉందని పౌరుల ప్రాథమిక హక్కులను పరిర క్షించడానికి సుప్రీంకోర్టు ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన పునరు ద్ఘాటించారు. విపక్ష నేతలు పరిపాలనపరంగా ఒక వినతిపత్రాన్ని సమ ర్పించడానికి బదులుగా, సుప్రీంకోర్టుకు ఉన్న న్యాయపరమైన అధికారా లను ఆశ్రయించడం మరింత సముచితంగా ఉంటుందని.. ఇలాంటి అంశాలే కొన్ని మంగళవారం సుప్రీంకోర్టులో విచారణకు రానున్నందున వారి పిటిషన్ ను సోమవారమే దాఖలు చేయొచ్చని సీజేఐ తన లేఖలో సూచించారు. వారు తమ పిటిషన్ ను ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4.30లోపు భౌతికంగా సుప్రీంకోర్టులోగానీ, లేదా ఆన్లైన్ (ఈ ఫైలింగ్) ద్వారా ఏ సమయంలోనైనా సమర్పించవచ్చన్నారు. 'అలా మీరు దాఖలు చేసిన పిటిషన్ ను చట్టప్రకారం వీలైనంత త్వరగా విచారి స్తామని నా తరఫున మీకు హామీ ఇస్తున్నాను" అని సీజేఐ పేర్కొన్నారు. అది శాంతి భద్రతల సమస్య.. నా పరిధి కాదు గత కొన్ని రోజులుగా ఢిల్లీలో సీఈసీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలు, వాటికి సంబంధించిన ఆంక్షలపై మీడియా ప్రశ్నించగా.. అది శాంతిభద్రతల సమస్య అని, తన పరిధిలోకి రాదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. సోమవారం ఇక్కడ జరిగిన జాతీయ మానవ హక్కుల కమిషన్ 33వ వార్షికోత్సవానికి హాజరైన సీజేఐ విలేకరులతో మాట్లాడారు. సుప్రీంకోర్టుకు విపక్ష నేతల మార్చ్ గురించి ప్రశ్నించగా... దానిపై తాను ఎలాంటి వ్యాఖ్యలూ చేయబోనన్నారు. కాగా.. ఢిల్లీలో జరి గిన ఆందోళనల సందర్భంగా న్యాయవాదుల నిర్బంధం, పోలీసుల మితి మీరిన చర్యల గురించి సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర నారాయణ న్ సోమవారం సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. సీని యర్ న్యాయవదులను వీధుల్లో ఈడ్చుకెళ్లారని.. ఇది అత్యంత అనుచిత మైన చర్య అని, ఇలా జరిగి ఉండకూడదని పేర్కొన్నారు. పోలీసులు సంయమనం పాటించేలా ధర్మాసనం ఆదేశించాలని కోరారు. నిరసనలకు సంబంధించిన ఇతర అంశాలతో కలిపి దీనిపైన కూడా మంగళవారం విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సీజేఐ.. శాంతియుత నిరస నల్లో పాల్గొనే హక్కు ప్రతి న్యాయవాదికీ ఉందని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని మంగళవారం విచారణలో చేర్చేందుకు అంగీకరించారు.

# కొత్త ఓటరు ఫారం-6పై ఇంకా నిర్ణయం తీసుకోలేదు!

**న్యూఢిల్లీ:** ఓటర్ల జాబితాలో కొత్తగా పేర్లు నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం(ఈసీ) తీసుకొచ్చిన (సవరించిన) ఫారం-6పై తాము ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆ ఫారాన్ని ఆమోదించలేదని, తిరస్కరించ లేదని తెలిపింది. బీహార్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐర్)పై 2026 మేలో తీర్పు వెలువరించే సమయానికి కొత్త ఫారం-6 ఉనికిలోనే లేదని వివరించింది. ఈ అంశంపై తాము విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ మేరకు స్పష్టం చేసింది. ఈసీ పనితీరు, ఫారం-6లో మార్పులు, సర్ ప్రక్రియపై దాఖలైన పిటిషన్ ను విచారిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. గతంలో సుప్రీం కోర్టు కొత్త ఫారం-6ను ఆమోదించిందని ఎన్నికల సంఘం పేర్కొన్న విషయాన్ని పిటిషనర్ తరఫు న్యాయవాది నరేంద్ర మిశ్రా ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెల 5న జరిగిన విచారణ సందర్భంగా ఈ ఫారాన్ని ఆమోదించలేదని సీజేఐ స్పష్టం చేశారని ఆయన గుర్తుచేశారు. దీనిపై స్పందించిన జస్టిస్ బాగ్చి కొత్త పారం-6పై ఎలాంటి న్యాయ నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు. బిహార్ సర్ కేసు విచారణ జరిగిన ప్పుడు ఈ కొత్త ఫారం అందుబాటులో లేదని ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యల అర్థం కూడా అదేనని వివరించారు. దీన్ని ఆమోదించి నట్లు గానీ, తిరస్కరించినట్లు గానీ భావించరాదని స్పష్టం చేశారు. కోర్టు గత ఆదేశాలను, వ్యాఖ్యలను ప్రస్తుతం సవరించిన ఫారం-6కు ఆమో దంగా పేర్కొనడం తప్పుదోవ పట్టించడమేనని, ఇలాంటి వ్యాఖ్యలను సహించబోమని సీజేఐ అన్నారు.

# ఈసీ నిర్ణయాలను సమీక్షించండి

సర్ను తాత్కాలికంగా నిలిపివేయండి
ఓటర్ల జాబితాలో అవకతవకలపై బాధ్యుల మీద చర్యలు తీసుకోండి
సుప్రీంకోర్టులో 'ఇండి' నేతల పిటిషన్ నేడు విచారణ జరిగే అవకాశం

**న్యూఢిల్లీ :** ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం (ఈసీ) తీసుకున్న అన్ని నిర్ణయాలను సమీక్షించాలని ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎస్ఐఆర్ను తాత్కాలికంగా నిలిపివేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, తృణమూల్ ఎంపీ సౌగతారాయ్, ఎస్పీ అధి నేత అఖిలేశ్, ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్,సుప్రియా సూలే(ఎన్సీపీ-ఎస్సీ), సంజయ్రౌత్(శివసేన-ఉద్ధవ్), డీ.రాజా(సీపీఐ), ఎంఏ బేబీ(సీపీఎం), మహువా మారి(జేఎంఎం) సంయుక్తంగా ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల సంఘం, సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్సింగ్ సంధు, వివేక్ జోషిలను ప్రతివాదులుగా చేర్చారు. సాయంత్రం 4.30లోగా పిటిషన్ దాఖలు చేయాల్సి ఉండగా.. ఆలోపు రాహుల్గాంధీ తదితరులు సుప్రీంకోర్టుకు రాలేకపోయారు. దీంతో న్యాయవాది ప్రసన్న పిటిషన్ దాఖలు చేశారు. తర్వాత సంబంధిత పత్రాలపై సంతకం చేయటానికి రాహుల్, ఐరే, ఇతర నేతలు కోర్టుకు వెళ్లారు. ప్రతిపక్ష నేతలు తమ పిటిషన్లో పలు కీలక అంశాలను పేర్కొన్నారు. ఎస్ఐఆర్కు సంబంధించి ఎన్నికల సంఘం (ఈసీ)లో జరిగిన సమావేశాలు, తీసుకున్న నిర్ణయాలు, వ్యక్తమైన అభ్యంతరాలు మొదలైన వాటికి సంబంధించిన అన్ని "రికార్డులను సమర్పించేలా ఈసిని ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితా తయారీ, మార్పులు చేర్పులలో నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఓటర్ల జాబితాలో సవరణ లపై, ఈవీఎంల వినియోగంపై స్వతంత్ర ఆడిటింగ్ జరిపించాలని పిటిషన్లో విజ్ఞప్తి చేశారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# ఎల్‌నినో విపత్కర పరిస్థితుల నుంచి బయటపడేందుకు ముందస్తు ప్రణాళికలు

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**ప్రజా దీవెన, నల్లగొండ:** ఎల్ నినో వంటి విపత్కర పరిస్థితులలో రా ష్ట్ర ప్రజలను కాపాడేందుకు ముందస్తు ప్రణాళికలతో ప్రభు త్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉ పముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్క అన్నారు.ఎల్ నినో ప్రభా వం, ఉత్పన్నమయ్యే ప రిస్థితుల పై వాస్తవ పరిస్థితులను రాష్ట్ర రై తాంగానికి వెల్లడించేందుకు ఉద్దే శించి సోమవారం రాష్ట్ర వ్యాప్తం గా అన్ని రైతు వేదికలలో లక్షలా ది మంది రైతులకు తెలి యజే యాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభు త్వం వీడియో కాన్ఫరెన్స్ ఏ ర్పా టు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఢిల్లీ నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రా ష్ట్ర రైతాంగంతో మాట్లాడుతూ ప్ర పంచ వాతావరణ సంస్థ నివేదిక ప్రకారం ఈ సంవత్సరం ఏర్పడ్డ ఎల్ నినో డిసెంబర్లో పూర్తి గరిష్ట స్థాయికి చేరనుందని, 2027 వ రకు ఇలాంటి పరిస్థితులు నెల కొంటాయన్న అంచనా ఉన్నట్లు తెలిపారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, ఇదివరకే దక్షిణాఫ్రికా దేశాలలో తక్కువ వర్షపాతం నమోదయి అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రజలు, రై తులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని చెప్పారు.వ్యవసాయ అ నుబంధ రంగాల్లో, తాగునీటికీ ఇ బ్బందులు ఏర్పడే పరిస్థితులు ఉ న్నాయన్నారు. వీటన్నిటిని దృ ష్టిలో ఉ ంచుకొని విపత్తులో ప్రజ లను, రైతులను కాపాడుకు నేం దుకు రాష్ట్ర ప్రభుత్వం గడిచిన నాలుగు నెలల నుండి వ్యవసా య శాస్త్రవేత్తలు, అధికారులు, జి ల్లా యంత్రాంగాల ద్వారా అప్ర మత్తం చేస్తున్నదని,ఎల్ నినో అ నేది ఒక విపత్తు అని ,ఈ ప్రమా దకర విపత్తులో ప్రజలను, రైతు లను అప్రమత్తం చేస్తూ వారిని కాపాడుకునేందుకు అందరూ స హకరించాల్సిన అవసరం ఉంద ని అన్నారు. ముఖ్యంగా అన్ని రా జకీయ పార్టీలు రాజకీయాలక తీ తంగా రైతులను కాపాడుకునే లా ప్రవర్తించాలని కోరారు. ఎల్ నినో పరిస్థితులలో తాగునీ రు అత్యంత ముఖ్యమైనదని, దీన్ని దృష్టిలో ఉ ంచుకుని రాష్ట్రం లోని ప్రజలు, రైతులు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ప్రస్తు తం సాగు చేసిన పంటలు, నీటి వన రులు కాపాడుకోవాలని, పం టల సాగులో నష్టాలను తగ్గించి రైతుల ప్రయోజనాలను కాపాడా లని, శాస్త్రవేత్తల సూచనల ప్రకా రం వారి ఆలోచన ప్రకారం ముం దుకెళ్లాలని, నీరు అందుబాటు లో లేని ప్రాంతాల్లో సాగు చేయ డం వల్ల నష్టం ఏర్పడుతుందని, జలాశ యాల్లో ఉన్న నీటిని తా గునీటి అవసరాలకు వినియోగిం చాలని, వ్యవసాయ విశ్వవిద్యా లయం, వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు ప్రకారం తక్కువ కా లంలో పండే పంటలు వేసుకోవా లని, నీరు లేని చోట అసలు వ్య వసాయం సాగు చేయవద్దని, కొ త్తగా నాటిన ఉద్యాన పంటలు కాపాడుకోవాలని, విత్తనాల ల భ్యత, ఉద్యాన పంటల సాగు, తక్కువ కాలంలో చేతికొచ్చే పం టలపై శాస్త్రవేత్తలను, వ్యవసా య అధికారులను సంప్రదించాల ని, ఎల్ నినో పై వదంతులను న మ్మవద్దని, రానున్న జూన్, జూలై వరకు కూడా వర్షం పడే అవకా శం లేదని అన్నారు. రిజర్వాయర్లు, ప్రా జెక్టులు, చెరు వులలో అందుబాటులో ఉన్న నీ టిని వ్యవసాయానికి కాకుండా తాగునీటికి విని యోగించాలని, లేకుంటే మనుషులు, పశువు ల కు తాగునీరు దొరికే పరిస్థితి లేద ని, అవసరమైతే రెండు సంవత్స రాల వరకు నీరు నిలువ ఉంచు కొని జాగ్రత్తగా కాపాడుకునేలా ముందుకెళ్లాల్సిన అవసరం ఉం దన్నారు. ఎల్ నినో పరిస్థితు ల ను రైతు సోదరులు విపత్తుగా భావించి సహకరించాలని, సమా జంలోని ప్రతి ఒక్కరూ శాంతి యుతంగా ప్రభుత్వానికి సహక రిస్తే సమాజాన్ని కాపాడ గలుగు తామని అన్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లా డుతూ ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో విపత్తు పొంచి ఉందని, ఈ విషయమై రైతులను ముందుగా నే అప్రమత్తం చేశామని, దీనివల్ల రాష్ట్రంలో సుమారు 15 లక్షల ఎ కరాల వరి విస్తీర్ణం తగ్గిందని, రా బోయే రోజుల్లో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉండే అవకాశం ఉందని, పసిఫిక్ మహాసముద్రం లో వడగాలుల వల్ల వర్షాలు త గ్గి, ఉష్ణోగ్రతలు పెరిగాయని, రైతులు పరిస్థితులు అర్థం చేసు కొని మెలగాలని ,వచ్చే సీజన్ వరకు కూడా వర్షాలు రాకపోవ చ్చని అన్నారు. ఇలాంటి విపత్క ర పరిస్థితులు ఉ న్నప్పటికీ రా ష్ట్రంలో 10 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేశామని, ఉ న్న వనరులతో పంటలు పండిం చుకునేందుకు ప్రణాళిక రూపొం దించామని, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, రైతులు ఎల్ నినో ను ప్రపంచ విపత్తుగా భావించి ముందు జాగ్రత్త చర్యలు తీసు కో వాలన్నారు. రిజర్వాయర్లు, ప్రాజె క్టులలో ఉన్న నీటిని ఏ విధంగా వాడుకోవాలో జిల్లా కలెక్టర్లు ప్ర ణాళిక రూపొందించాలని, ఎట్టి పరిస్థితులలో సాగునీటికి నీరు వాడడానికి అవకాశం లేదని, వి ద్యుత్ పరిస్థితులు కూడా సరిగా లేవని, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ హైడల్ విద్యుత్ ఉ త్పత్తికి అవ కాశం లేదని, థర్మల్ పవర్ కి కూ డా సమస్యలు ఉన్నాయని, వీట న్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతు లు నూనెగింజలు, పప్పు ధా న్యాలు మాత్రమే పండించాలని, సాగులో ఉన్న పంటలను కాపా డుకోవాలని, అతి తక్కువ కాలం లో చేతికొచ్చే పంటలే రబీలో వే యాలని, విద్యుత్ శాఖ రైతుల కు ఎన్ని గంటలు విద్యుత్ సర ఫరా చేస్తారో తెలియజేయాలని, గరిష్టంగా థర్మల్ విద్యుత్తును ఉత్పత్తి చేయాలని ,అన్ని థర్మల్ స్టేషన్స్ నడిచేలా చర్యలు తీసు కోవాలని, సోలార్ ద్వారా అన్ని పథకాలు ఉపయోగించు కోవా లని, భూగర్భ జలాలు, విద్యుత్ సరఫరా పై వాస్తవ పరిస్థితులను రైతులకు తెలియజేయాలని ఆదే శించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఎల్ నినో పరిస్థి తులను ఎదుర్కొనేందుకు ఆ యా రంగాల వారీగా తీసుకుం టున్న చర్యలను రైతులకు వివ రించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, విద్యుత్ శాఖ చీఫ్ సెక్రెటరీ నవీ న్ మిట్టల్, ఈఎన్ సి కృపాకర్ రెడ్డి, వాతావరణ శాఖ డైరెక్టర్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జాన య్య, ఉద్యాన విశ్వవిద్యాల యం వీసీ ప్రొఫెసర్ రాజిరెడ్డి, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్, తది తరులు వారి శాఖల ద్వారా ఎల్ నినో పరిస్థితులలో చేపట్టనున్న కార్యాచరణ పై వివరించారు. కా గా ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జి ల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ న ల్గొం డ జిల్లా ,కనగల్ మండలం, పగి డిమర్రి రైతు వేదిక నుండి హా జర య్యారు.జిల్లా వ్యవసాయ, అను బంధ శాఖల అధికారులు పాల్గొ న్నారు.



### ప్రతినీటి బొట్టును పొదుపుగా వినియోగించుకోవాలి

ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రై తులు తక్కువ పెట్టుబడితో అధి క లాభాలు వచ్చే పంటలను సా గు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. నీటి లభ్య తను బట్టి పంటలను ఎంపిక చే సుకోవాలని, రానున్న 300 రోజు లు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. సోమవారం పగిడిమర్రి గ్రామంలో రై తు వేదిక సెంటర్ లో తెలం గా ణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ అనం తరం కలెక్టర్ రైతులతో ముఖా ముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్‌నినో ప్రభావం కారణంగా నీటి విని యోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించా ల్సిన అవసరం ఉందన్నారు. నా గార్జున సాగర్‌లో సాగునీటి ల భ్యత పరిమితంగా ఉ ండటంతో చెరువులు, కాలువలు, బోరుబా వుల్లో అందుబాటులో ఉన్న నీటి ని జాగ్రత్తగా వినియోగించు కోవా లని ,ప్రతి నీటి బొట్టును కాపాడు కుంటూ, ఎంత అవసరమో అం త మాత్రమే వినియోగించుకోవా లన్నారు. భూమి స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా పెసర్లు, మినుములు, కందులు, పొద్దుతి రుగుడు, నువ్వులు వంటి ఆరు తడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. రైతులు పరస్పరం చర్చించుకుని ప్రత్యామ్నాయ పంటలపై తమ అభిప్రాయాలను తెలియజేస్తే, వాటిని ప్రభుత్వానికి నివేదిస్తామ ని అన్నారు. పండ్లు, కూరగాయ ల సాగు వంటి ప్రత్యామ్నాయా లపై రైతులు దృష్టి సారించాల న్నారు. జూన్, జూలై నెలల వ రకు నీటిని పొదుపుగా వినియో గించుకుంటూ అప్రమత్తంగా ఉం డాలని, అందరూ సమష్టిగా ప ని చేసి నీటి ఎద్దడిని అధిగమిం చా లని కలెక్టర్ పిలుపునిచ్చారు. వ్య వసాయ పనులు లేని సమయం లో ఉపాధి హామీ పనులను విని యోగించుకుని కూలీలు జీవనో పాధి పొందవచ్చని తెలిపారు. రై తులకు అవసరమైన స్ప్రింక్లర్లు తదితర వ్యవసాయ పరికరాల వివరాలను తెలియజేస్తే, ప్రభు త్వ సహకారంతో వాటిని సమ కూర్చేందుకు కృషి చేస్తామని చె ప్పారు. గ్రామంలో ఏర్పాటు చే స్తున్న 5 రైతు క్లస్టర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిల్లా హార్టికల్చర్ అధికారి శేఖర్, ట్రా న్స్కో ఎస్ఈ ,తహసిల్దార్ పద్మ ఎంపీడీవో వేద రక్షిత సర్పంచ్ నా గవెల్లి నాగమణి సైదులు, ఏఈఓ కీర్తన, జగల్ రెడ్డి, ఇతర అధికా రులు, రైతులు పాల్గొన్నారు.

# నల్లగొండ రెడ్‌క్రాస్‌కు తొలి మహిళా చైర్మన్‌గా డాక్టర్ హేమలత

## కీలక పదవులన్నీ ఏకగ్రీవం నూ తన కమిటీపై సభ్యుల్లో హర్షం





**ప్రజా దీవెన, నల్లగొండ:** నల్లగొండ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చరి త్రలో నూతన అధ్యాయం ఆవి ష్కృతమైంది. సొసైటీ తొలి మ హిళా చైర్మన్‌గా డాక్టర్ హేమలత ఎంపికయ్యారు. కీలక పదవుల కు పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎ న్నిక కావడంతో నూతన నా య కత్వం కొలువుదీరింది. చైర్మన్‌గా డాక్టర్ హేమలత, వైస్ చైర్మన్‌గా భీమనపల్లి శ్రీకాంత్, ట్రెజరర్‌గా కుంభం జ్యోతి రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా మంచుకొండ చిన్న బిక్షమయ్య ఎంపికయ్యారు. నామినేషన్ల దాఖలుకు కేటాయిం చిన పది నిమిషాల గడువులో ఈ పదవులకు పోటీగా ఎవరూ నామినేషన్లు దాఖలు చేయకపో వడంతో వీరి ఎంపిక ఏకగ్రీవంగా పూర్తయింది.

### సేవా కార్యక్రమాలపై కొత్త ఆశలు

నల్లగొండ రెడ్‌క్రాస్ సొసైటీకి నూ తన నాయకత్వం రావడంతో స భ్యుల్లో హర్షం వ్యక్తమవుతోంది. మానవతా సేవలను మరింత వి స్తరించడం, పేదలకు వైద్య సహా యం అందించడం, రక్తదాన కా ర్యక్రమాలను బలోపేతం చేయ డం, సొసైటీ అభివృద్ధికి కొత్త ది శానిర్దేశం చేయడంపై నూతన క మిటీ దృష్టి సారిస్తుందనే ఆశాభా వం వ్యక్తమవుతోంది. సేవా స్ఫూ ర్తితో ప్రజలకు మరింత చేరువగా రెడ్‌క్రాస్ సేవలను తీసుకెళ్లడంలో నూతన కమిటీ కీలక పాత్ర పోషి స్తుందని సభ్యులు ఆశిస్తున్నారు. నల్లగొండ రెడ్‌క్రాస్ సొసైటీ భవి ష్యత్ ప్రస్థానంలో ఈ నూతన నా యకత్వం ఎలాంటి మార్పులు తీ సుకొస్తుందోనన్న ఆసక్తి నెలకొం ది.

# తిరుమలరాయనిగూడెంలో గాయత్రీదేవి అవతారంలో దుర్గమ్మ



**శాలిగౌరారం:** శాలిగౌరారం మండలం తిరుమలరాయనిగూడెం గ్రామంలో కొలువైన దుర్గాదేవి సోమవారం గాయత్రీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు అమ్మవారిని గాయత్రీదేవిగా అలంకరించారు. విగ్రహ దాతలు బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్-శ్రీలత దంపతుల ఆధ్వర్యంలో ప్రధాన పూజారి రామడుగు వెంకట రామశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భవాని మాలధారులు గంధసిరి నాగరాజు, మలుగ రమేష్, బంటు నరేష్, వడ్లకొండ శివ, వడ్లకొండ తరుణ్, గంధసిరి సాయి, వడ్లకొండ చరణ్, గౌర సతీష్, వడ్లకొండ సతీష్, పులిగిల్ల వెంకన్న తదితర స్వాములు పాల్గొన్నారు.

# బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌పై రాజకీయ రగడ

## కేంద్రం ప్రతిపాదించిన మార్గాన్ని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది: సంకినేని

**ప్రజా దీవెన కోదాడ:** తెలంగాణలో బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పు వ్యవహారం రాజకీయ దుమారం రేపుతోందని ప్రజా ప్రయోజనాలే పరమావధిగా ఉండాల్సిన అభివృద్ధి ప్రాజెక్టులో వ్యక్తిగత వ్యాపార ప్రయోజనాలకు చోటు కల్పిస్తున్నారని భారతీయ యువ మోర్చా రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ ధ్వజమెత్తారు. సోమవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో ఉన్న బీజేపీ కంటెస్టెంట్ అభ్యర్థి వేలంగి రాజు అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంకినేని వరుణ్, మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి సూర్యాపేట మీదుగా కోదాడ, నందిగామ, విజయవాడ వైపు 369వ జాతీయ రహదారి వెంబడి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు వేగవంతమైన రవాణా సౌకర్యం కల్పించాల్సిన ప్రాజెక్టును మార్గమార్పుల రాజకీయాలకు వేదికగా మార్చడం తగదని విమర్శించారు. ప్రజల బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ మార్పు వల్ల ఏ ప్రాంతానికి ఎంత ప్రయోజనం కలుగుతుంది. మొదట ప్రతిపాదించిన మార్గాన్ని మార్చాల్సిన అవసరం ఏమిటి? కొత్త మార్గం వల్ల లాభపడే ప్రాంతాల ఎంపికకు ప్రాతిపదిక ఏమిటి ఈ ప్రశ్నలకు పారదర్శకంగా సమాధానాలు చెప్పకుండా క్యాబినెట్



తీర్మానాలతో ప్రజల్లో అనుమానాలు పెంచడం సరికాదన్నారు.అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉ ంటే, కేంద్రం మొదట ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సూర్యాపేట జిల్లాకు చెందిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి లకు జిల్లా అభివృద్ధిపై నిబద్ధత ఉంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఒత్తిడి తీసుకువచ్చి ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యత కల్పించాలని సవాల్ విసిరారు. నకిరేకల్, సూర్యాపేట, హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా బుల్లెట్ ట్రైన్ సాధన కోసం ఒక్కతాటిపైకి రావాలని సంకినేని వరుణ్ పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్టు కేవలం రైల్వే మార్గం అంశం మాత్రమే కాదని, ప్రాంతీయ అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, భవిష్యత్ రవాణా సౌకర్యాలతో ముడిపడిన కీలక అంశమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి బీజేపీ కట్టుబడి ఉంటుందని ప్రకటించిన ఆయన, రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, కార్మిక-కర్షక సంఘాలన్నీ కలిసి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడాలని కోరారు. బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌పై ప్రభుత్వం పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని, మార్గమార్పునకు గల కారణాలను ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు.బిజెపి నాయకులు వేలంగి రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిధులతో జరుగుతున్న అభివృద్ధిని తమ ప్రభుత్వ అభివృద్ధిగా చూపించుకునే ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ లో జరుగుతున్న అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతుందని, నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలండి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, ఓరుగంటి కిట్టు, వంగాల పిచ్చయ్య, శివ, నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భారత్, జపాన్ స్నేహబంధానికి కొత్త బాటలు

**పారిశ్రామిక, సాంకేతిక,**
**విద్యా రంగాల్లో సహకారం విస్తరించాలి**

**శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,**
**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లు**



**ప్రజా దీవెన, హైదరాబాద్:** భారత్–జపాన్ దేశాల మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహ సంబంధాలను మరింత బలో పే తం చేస్తూ, తెలంగాణ-- జపాన్ లోని హిరోషిమా ప్రాంతాలమధ్య పారిశ్రామిక, సాంకేతిక, విద్యా, ప రిశోధన రంగాల్లో పరస్పర సహ కారాన్ని విస్తరించుకోవాలని తె లంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆ కాంక్షించారు. అంతర్జాతీయ శా సనసభల మధ్య పరస్పర అ వగాహన, సహకారం ప్రజాస్వా మ్య వ్యవస్థల బలోపేతానికి దో హదపడతాయని వారు పేర్కొన్నారు. తెలంగాణ శాసనసభను సోమవారం జపాన్‌లోని హిరోషి మా ప్రిఫెక్చురల్ అసెంబ్లీ, ప్రభుత్వ ప్రతినిధుల బృందం సందర్శించిం ది. ఈ సందర్భంగా అసెంబ్లీలో ని ర్వహించిన ప్రత్యేక సమావేశం లో తెలంగాణ-- జపాన్ ప్రాంతాల మధ్య స్నేహ సంబంధాలు, పెట్టుబడుల అవకాశాలు, సాం కే తిక పరిజ్ఞాన మార్పిడి, ప్రజాస్వా మ్య సంస్థల పనితీరు వంటి అం శాలపై చర్చించారు. జపాన్ ప్ర తినిధులకు తెలంగాణ శాసన స భ తరపున ఘన స్వాగతం పలి కారు.

### యువతకు ఉపాధి కల్పించే
### పరిశ్రమలకు ప్రోత్సాహం

భారత్, జపాన్ దేశాల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న సం బంధాలు పరస్పర విశ్వాసం, గౌరవం, సహకారానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని శాసన మండ లి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, పారిశ్రామిక అభివృద్ధి, క్రమశిక్షణ, పరిశోధనలు, నూతన ఆవి ష్కరణల్లో జపాన్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని కొని యాడారు. సమాచార సాంకేతిక త, ఫార్మా, వ్యవసాయం, వై ద్యం, విద్య, మౌలిక సదుపాయా ల రంగాల్లో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపా రు. ఈ నేపథ్యంలో తెలంగాణ, హిరోషిమా ప్రాంతాల మధ్య పారిశ్రామిక, సాంకేతిక, విద్యా, సాం స్కృతిక సంబంధాలను మరింత విస్తరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో తీవ్ర వి ధ్వంసాన్ని ఎదుర్కొన్న హిరోషి మా నగరం తిరిగి అభివృద్ధి ప థంలో పయనిస్తూ ప్రపంచానికి శాంతి, పునర్నిర్మాణం, పట్టుదల కు ప్రతీకగా నిలిచిందని పేర్కొ న్నారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి, సామరస్యం, సుస్థిర అభివృద్ధి సాధించాలంటే దేశాల మధ్య స హకారం కీలకమని స్పష్టం చేశా రు. తెలంగాణలో జపాన్ పెట్టుబడు లు మరింత పెరగాలని, యువత కు ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి సం స్థల ఏర్పాటుకు ఇరు ప్రాంతాలు కలిసి పనిచేయాలని సూచించా రు. ప్రజాస్వామ్య విలువలు, శా సన ప్రక్రియలు, పరిపాలనా వి ధానాలపై పరస్పర అనుభవాల ను పంచుకోవడానికి ఇలాంటి సమావేశాలు ఉపయోగపడతా యని తెలిపారు. హైదరాబాద్‌కు జపాన్‌లోని మియోషి నగరంతో ఉన్న సోదర నగర సంబంధాలు ఇరు ప్రాంతాల మధ్య అనుబం ధానికి నిదర్శనమని పేర్కొన్నా రు.

### తెలంగాణ మానవ
### వనరులు కలిస్తే అద్భుత ఫలితాలు

తెలంగాణ, హిరోషిమా ప్రాంతాల మధ్య సాంకేతిక పరిజ్ఞానం, పరి శ్రమలు, విద్య, పరిశోధనలు, ఆవిష్కరణల రంగాల్లో విస్తృత అ వకాశాలు ఉన్నాయని శాసనస భ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. హైదరాబాద్ అంతర్జా తీయ స్థాయిలో ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీ, పరిశోధన, పారి శ్రామిక రంగాలకు ప్రధాన కేంద్రం గా ఎదుగుతోందని వివరించారు.

జపాన్ పారిశ్రామిక సంస్థలు తె లంగాణలో పెట్టుబడులు పెట్టేం దుకు ముందుకు రావాలని ఆ యన కోరారు. ముఖ్యంగా ఆటో మొబైల్, ఎలక్ట్రానిక్స్, సెమీకం డక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, అధునాతన తయారీ రంగాల్లో జపాన్ సాంకే తిక నైపుణ్యాన్ని తెలంగాణలోని మానవ వనరులతో అనుసంధా నిస్తే ఇరు ప్రాంతాలకు ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయ పడ్డారు. తెలంగాణ శాసనసభ, హిరోషి మా ప్రిఫెక్చురల్ అసెంబ్లీ మధ్య స భా నిర్వహణ, శాసన విధానా లు, కమిటీల పనితీరు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పై అనుభవాలను పంచుకోవడం ప్రయోజనకరమని తెలిపారు. ప్ర తినిధుల పర్యటనలు, అధ్య య న కార్యక్రమాలు, పరస్పర చర్చ లను మరింత విస్తరించాలని ఆ కాంక్షించారు. క్రమశిక్షణ, సమయ పాలన, సాంకేతిక నైపుణ్యం, వి పత్తుల నిర్వహణ వంటి అంశా ల్లో జపాన్ అనుభవాల నుంచి నే ర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని స్పీకర్ పేర్కొన్నారు. విద్యార్థులు, పరిశోధకులు, పా రి శ్రామికవేత్తలు, సాంకేతిక నిపు ణుల పరస్పర మార్పిడి కార్యక్ర మాలను ప్రోత్సహించాలని సూ చించారు. హిరోషిమా నగరం విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు సాగిన ప్ర యాణం శాంతి, సహనం, మాన వత్వం ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెబుతోందని అన్నారు. ఈ సమావేశం అధికారిక పర్యట నకే పరిమితం కాకుండా తెలంగా ణ--జపాన్ ప్రాంతాల మధ్య భవి ష్యత్తు భాగస్వామ్యానికి బలమై న పునాదిగా నిలవాలని ఆకాం క్షించారు. ఈ సమావేశంలో శాస న మండలి డిప్యూటీ చైర్మన్ బం డ ప్రకాష్, శాసన మండలి కార్య దర్శి డా. నరసింహాచార్యులు, శా సనసభ కార్యదర్శి ఆర్. తిరుపతి, జపాన్ ప్రతినిధుల బృందం సభ్యులు, శాసనసభ, శాసన మండలి ఉన్నతాధికారులు పా ల్గొన్నారు. తెలంగాణలో జపాన్ పెట్టుబడులకు ప్రోత్సాహం, యువతకు ఉ పాధి అవకాశాల విస్త రణ, సాంకేతిక పరిజ్ఞాన మార్పి డి, ప్రజా స్వామ్య సంస్థల మధ్య పరస్పర సహకారం వంటి అంశా లకు ఈ పర్యటన మరింత ఊత మిస్తుందనే ఆశాభావం వ్యక్తమైంది.




# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

### పోలీసులకు యాదాద్రి జోన్ ఐ జీ
### షాహనవాజ్ ఖాసిం ఆదేశం



**ప్రజా దీవెన, చిట్యాల:** ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే లక్ష్యం గా పోలీసు అధికారులు నిరంత రం అప్రమత్తంగా ఉంటూ, నేరా ల నియంత్రణతో పాటు రోడ్డు ప్ర మాదాల నివారణకు ప్రత్యేక కా ర్యాచరణ చేపట్టాలని యాదాద్రి జోన్ ఐజీ షాహనవాజ్ ఖాసిం ఆ దేశించారు. సోమవారం చిట్యాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేసిన ఆయన, స్టేషన్‌లో ని ర్వహిస్తున్న విధులు, కేసుల ద ర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వ హణ, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సమీ క్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పాల్గొన్నారు.

### ఫిర్యాదుదారులకు సత్వర న్యా యం
### అందించాలి

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని చట్టప్రకారం సత్వర న్యాయం అందేలా చర్య లు తీసుకోవాలని ఐజీ సూచిం చారు. ప్రతి ఫిర్యాదును ప్రాధా న్యతతో పరిశీలించి, బాధితుల్లో పోలీస్ శాఖపై నమ్మకం పెంపొం దించేలా విధులు నిర్వహించాల ని స్పష్టం చేశారు. పెండింగ్ కేసు ల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

### ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం

చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ని జాతీయ రహదారితో పాటు ఇ తర రహదారులపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేప ట్టాలని ఐజీ సూచించారు. తర చూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల ను గుర్తించి, వాటికి గల కారణా లను విశ్లేషించి సంబంధిత శాఖ ల సమన్వయంతో నివారణ చ ర్యలు చేపట్టాలని తెలిపారు. అ తివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మ ద్యం సేవించి వాహనాలు నడప డం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘ నలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాహనదారులకు హెల్మెట్, సీ ట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించడంతో పాటు, రహదారి భద్రతపై విస్తృత ప్రచారం నిర్వ హించాలని సూచించారు. ప్రమా దాలు జరిగిన వెంటనే స్పందించి క్షతగాత్రులకు సకాలంలో వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

### మహిళలు, బాలల భద్రతకు ప్రాధాన్యం

మహిళలు, బాలికలు, చిన్నారు ల భద్రత విషయంలో రాజీ పడ కూడదని ఐజీ స్పష్టం చేశారు. పోక్సో చట్టం కింద నమోదయ్యే కేసులను అత్యంత ప్రాధాన్యత తో విచారించాలని, బాధిత బాల బాలికలకు రక్షణ, భరోసా కల్పి స్తూ వారి గోప్యతను కాపాడాలని సూచించారు. శాస్త్రీయ ఆధారాల సేకరణతో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, నిందితులకు శిక్షలు పడే లా చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. పాఠశాలలు, కళాశాల లు, గ్రామా ల్లో అవగాహన కార్య క్రమాలు ని ర్వహించి, బాలలపై నేరాల నివా రణకు ప్రజలను చైత న్యపరచా లని తెలిపారు.

### దొంగతనాల నియంత్రణకు నిరం తర నిఘా

ఇళ్ల దొంగతనాలు, వాహనాల చో రీలు, ఇతర ఆస్తి సంబంధిత నే రాల నియంత్రణకు పటిష్ట చర్య లు చేపట్టాలని ఐజీ సూచించా రు. నేరాలు ఎక్కువగా నమోద య్యే ప్రాంతాలను గుర్తించి, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచడంతో పాటు సీసీ కె మెరాల వినియోగాన్ని ప్రోత్సహిం చాలని, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థ వంతంగా వినియోగించు కోవాల ని తెలిపారు. రౌడీషీటర్లు, గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులు, పునరావృత నేరస్తులపై నిఘా కొనసాగించా లని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చ ర్యలు తీసుకోవాలని సూచిం చా రు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫి ర్యాదు చేసేలా ప్రచారం నిర్వ హించాలని పేర్కొన్నారు.

### నాణ్యమైన దర్యాప్తుతో నేరస్తు లకు శిక్షలు
### పడేలా చర్యలు

పెండింగ్ కేసులను ఎప్పటికప్పు డు సమీక్షిస్తూ దర్యాప్తులను వేగ వంతం చేయాలని, సాక్ష్యాధారా లను పకడ్బందీగా సేకరించాలని ఐజీ ఆదేశించారు. కోర్టు కేసుల్లో సాక్షుల హాజరు, సమన్ల అమ లు, చార్జిషీట్ల దాఖలు వంటి అం శాలపై ప్రత్యేక దృష్టి సారించా లని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను సక్రమంగా నిర్వహి స్తూ, విధుల్లో పారదర్శకత, క్రమ శిక్షణ పాటించాలని స్పష్టం చేశా రు.

### ఐజీ సూచనల మేరకు
### చర్యలు తీసుకుంటాం: ఎస్పీ

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్ర మాదాల నివారణ, నేరాల ని యంత్రణ, మహిళలు, బాలల భ ద్రత, దొంగతనాల అరికట్టడం, ప్ర జలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఐజీ సూచనల మేరకు క్షేత్రస్థాయి ప ర్యవేక్షణను మరింత పెంచి, ప్రజలకు మెరుగైన సేవలు అందించ డంతో పాటు శాంతిభద్రతల పరి రక్షణకు కృషి చేస్తామని పేర్కొ న్నారు. ఈ తనిఖీలో నల్లగొండ డీ ఎస్పీ శివరాంరెడ్డి, చిట్యాల సీఐ సురేష్, ఎస్ఐ వెంకట్ రెడ్డి, ఇత ర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కరెంటు కోతలతో ఎండుతున్న వరి పొలాలు..

**ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలి :**
**రైతుల పంట పొలాలు ఎండిపోలేదని ఎమ్మెల్యే మందుల సామెల్ అనడం అర్ధరహితం : బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య**





**ప్రజా దీవెన :** సక్రమంగా కరెంటు సరఫరా లేక, కాల్వల్లో నీళ్లు విడుదల చేయకపోవడంతో వరి పొలాలు ఎండిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వానకాలం పంటలను కాపాడటంలో కాంగ్రెసు ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. యాసంగి పంటకు కరెంటు, నీళు ఇవ్వకుండా వరి వేయొద్దని చెప్పడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. వరుణ దేవుడి కరుణతో చెరువుల్లో నీళ్లు చేరి, బోర్లలో నీటిమట్టం పెరిగినా, తక్కువ వోల్టేజి, కరెంటు కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోతలు లేకుండా పన్నెండు గంటల నిరంతర కరెంటు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే సామిల్ వరి పంటలు ఎండిపోలేదని చెప్పడం అర్ధరహితం అని అన్నారు ఎక్కడా పొలాలు ఎండిపోలేదు, కరెంటు కోతలు లేవు, రైతులు సంతోషంగా ఉన్నారని, భారత రాష్ట్ర సమితి నాయకులే ధర్నాలకు ఉసిగొల్పుతున్నారని శాసనసభ్యులు అనడం సరికాదు. తాను రైతునే అని చెప్పుకునే శాసనసభ్యులు గ్రామాల్లోకి వచ్చి వాస్తవ పరిస్థితులు చూడాలని సీతయ్య అన్నారు రైతు ఎకరం వరి వేస్తే అందులో అర ఎకరం కరెంటు లేక ఎండిపోయిందని, ఫోటోలతో సహా రైతులు వాపోతున్నారని తెలిపారు. ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. ప్రజల, రైతుల బాధలను పట్టించుకోకుండా, వాటిని ప్రభుత్వ దృష్టికి తెస్తున్న ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేయడం శాసనసభ్యులకు తగదని, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నమేనని విమర్శించారు. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా రైతుల పక్షాన నిలబడి పోరాటాలు చేయడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు గుండ గాని రాములు గౌడ్ పాల్గొన్నారు

# విజయవాడ బైపాస్‌పై ఘోర విషాదం

### ఈవీ కారులో నలుగురు సజీవ దహనం

### రెయిలింగ్‌ను ఢీకొని క్షణాల్లో మంటల్లో చిక్కుకున్న ఎలక్ట్రిక్ కారు

**ప్రజా దీవెన, విజయవాడ:** విజ యవాడ బైపాస్‌పై ఘోర రోడ్డు ప్ర మాదం తీవ్ర విషాదాన్ని నింపిం ది. వేగంగా వెళ్తున్న ఎలక్ట్రిక్ (ఈ వీ) కారు అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న రెయిలింగ్‌ను బలం గా ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుం డగానే కారు పూర్తిగా అగ్నికి ఆ హుతైంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయా ణిస్తున్న నలుగురు మంటల్లో చి క్కుకుని సజీవ దహనమైనట్లు స మాచారం. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడటంతో పరిస్థితి విష మంగా ఉన్నట్లు తెలుస్తోంది. క్షత గాత్రుడిని వెంటనే ఆస్పత్రికి తర లించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంతో బైపాస్‌పై తీవ్ర కలక లం నెలకొంది. కారు మంటల్లో పూర్తిగా దగ్ధం కావడంతో ఘట నాస్థలంలో విషాదకర వాతావర ణం ఏర్పడింది. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు, మృతు ల వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనకు సంబంధించి పూర్తి వివ రాలు అందాల్సి ఉంది.

# దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే పూలను పూజిస్తారు



**ప్రజాదీవెన, కోదాడ:** పూలను పూజించే సంస్కృతి దేశంలో ఎక్కడా లేదనిఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే పూలను పూజిస్తారని మున్సిపల్ ఛైర్పర్సన్ ఎర్నేని కుసుమ అన్నారు. సోమవారం పట్టణములొ బాయ్స్ హై స్కూల్ నందు కోదాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకల్లో భాగంగా మూడవరోజు ఏ బతుకమ్మ కన్నా మూడో రోజు ముద్దపప్పు బతకమ్మ సందర్భంగా గౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజించి అందరితో కలిసి బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొన్నారు . అనంతరం ఆమె మాట్లాడుతూ.. బతుకమ్మ అంటే “బతుకు అమ్మా!” అని అర్థం. అమ్మవారిని ప్రకృతి స్వరూపిణిగా భావించి, వివిధ రకాల కాలానుగుణ పూలతో బతుకమ్మను పేర్చి, భక్తిశ్రద్ధలతో పూజించే సంస్కృతి ఉగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉన్నదని ఆమె గుర్తు చేశారు మహిళలు, బాలికలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆడపడుచులంతా సంతోషంగా గడిపారని తెలిపారు. బతుకమ్మ పండుగ విశిష్ఠత ప్రకృతి ఆరాధన తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి పూలతో ప్రకృతిని పూజించడం జరుగుతుందన్నారు. కులమత భేదాలు లేకుండా మహిళలంతా ఒకచోట చేరి పండుగ జరుపుకోవడం బతుకమ్మ ప్రత్యేకత అన్నారు. జానపద పాటలు, ఆటలు, సంప్రదాయ దుస్తులు, పూల అలంకరణలతో ప్రాంతీయ వారసత్వాన్ని కాపాడుకోవడం, స్థానికంగా లభించే పూలను ఉపయోగించడం ద్వారా ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు . . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి నూనె సులోచన, మున్సిపల్ అధికారులు స్థానిక నాయకులు కౌన్సిలర్ రావెళ్ళ కృష్ణ కిప్పిరి శెట్టి సుశీల దేవమణి మైలారి శెట్టి భాస్కర్, మల్లె కొండలు, ఎర్నేని రత్న కుమార్ మాతంగి శైలజ కేజమ్మ , రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ లో 108 అంబులెన్స్ సేవలపై ఢిల్లీ బృందం ఆడిట్

## అత్యవసర వైద్య సేవల నాణ్య తపై క్షేత్రస్థాయి పరిశీలన

## సిబ్బంది సేవలు, పనితీరుపై సంతృప్తి





**ప్రజా దీవెన నల్లగొండ టౌన్:** అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చడమే లక్ష్యంగా ఢిల్లీ నుంచి వచ్చిన జా తీయ నాణ్యతా ప్రమాణాల బృందం (NQAS) నల్గొండ జిల్లాలో 1 08 అంబులెన్స్ సేవలను క్షేత్రస్థా యిలో పరిశీలించింది. అంబులె న్స్‌ల పనితీరు, అత్యవసర వైద్య పరికరాల లభ్యత, సిబ్బంది నై పుణ్యాలు, సేవల నిర్వహణలో పాటిస్తున్న ప్రమాణాలను బృం దం సమగ్రంగా ఆడిట్ చేసింది.

### ప్రాణరక్షక పరికరాలపై ప్రత్యేక తనిఖీ

అంబులెన్స్‌లు అత్యవసర పరిస్థి తులను ఎదుర్కొనేందుకు సి ద్ధం గా ఉన్నాయా లేదా అనే అంశా న్ని బృందం పరిశీలించింది. వెం టిలేటర్, డీఫిబ్రిలేటర్, సక్షన్ పరి కరాలు, ఆక్సిజన్, అత్యవసర మందుల కిట్ అందుబాటుతో పాటు అంబులెన్స్‌ల నిర్వహణ తీరును తనిఖీ చేసింది.

### సిబ్బంది నైపుణ్యాలపై ఆరా

వైద్య అత్యవసర పరిస్థితులు, ప్రమాదాల్లో గాయపడిన వారికి చికిత్స అందించడం, గర్భిణులకు అత్యవసర వైద్య సహా యం, గుండెపోటు వంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవడంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు (EMT), అంబులెన్స్ పైలట్లకు ఉన్న పరిజ్ఞానాన్ని బృందం అం చనా వేసింది. నిర్దేశిత వైద్య ప్రో టోకాల్స్‌ను సిబ్బంది ఎంతవరకు పాటిస్తున్నారో పరిశీలించింది.

### రికార్డుల నిర్వహణపైనా దృష్టి

అత్యవసర కాల్స్‌కు స్పందించే సమయం, PCR నమోదు, ఇన్ఫెక్షన్ నియంత్రణ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, చేతుల పరి శుభ్రత, అంబులెన్స్‌ల శుభ్రత, క్రి మిసంహారక ప్రక్రియలను కూడా తనిఖీ చేసింది. నాణ్యమైన డా క్యుమెంటేషన్ విషయంలో మ రింత మెరుగుదల సాధించేందు కు పలు సూచనలు చేసింది.

### 24 గంటలూ ఉచిత సేవలు

జిల్లాలోని 108 అంబులెన్స్‌లు 24 గంటలూ ఉచిత అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నాయని, సగటు రెస్పాన్స్ టైమ్‌ను 20 ని మిషాల్లోపు ఉంచేందుకు కృషి చే స్తున్నామని జిల్లా ప్రోగ్రాం మేనే జర్ తెలిపారు.అంబులెన్స్‌ల ని ర్వహణ, ప్రాణాలను కాపాడ టం లో జుమీలు, పైలట్లు చూపుతు న్న అంకితభావంపై జాతీయ బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. అదే సమయంలో సేవల నాణ్య త మరింత మెరుగుపడేందుకు అవసరమైన సూచనలు చేసిం ది.ఈ ఆడిట్‌లో జిల్లా అధికా రు లు, క్వాలిటీ మేనేజర్‌తో పాటు 108 అంబులెన్స్ సేవల క్షేత్రస్థా యి సిబ్బంది పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ ) సామాన్యుడికి కొండంత ధైర్యం అని Human rights & Rti యాక్టివిస్ట్ ఉబ్బని రాజు అన్నారు, సోమవారం జిల్లా కేంద్రం లో ఆయన మాట్లాడుతూ సమాచార హక్కుల చట్టం అమలులోకి వచ్చి నేటికీ 21సంవత్సరాలు అవుతుందని, పారదర్శకమైన పాలనకు ఆర్టీఐ ఉపయోగపడుతుందని, ప్రజలకు జవాబుదారిగా ఉండి ప్రభుత్వ పాలనలో ఎలాంటి రహస్యాలు ఉండకూడదనే ముఖ్య లక్ష్యం తో ముందుకు వెళ్తుందని అన్నారు,అవినీతి ని అడ్డుకట్ట వేయడం లో సమాచార ఎంతగానో ఊయోగపడుతుందని అన్నారు,RTI కమిషన్ కేసులు పెండింగ్ తగ్గించడానికి కృషి చేయడంతో పాటు, గ్రామ స్థాయి నుండి RTI పై అవగాహన కార్యక్రమాలు కల్పించాలని,ఇది ఒక చట్టం మాత్రమే కాదని, పాలనలో పౌరులు కూడా భాగస్వామ్యం కావాలని, ఈ చట్టాన్ని వ్యక్తి గత అవసరాలకు కోసం కాకుండా సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలని అన్నారు.ఏటా లక్ష మంది సమాచారం కోసం దరఖాస్తు చేస్తున్నారని RTI దరఖాస్తులను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు PIO లు, కమిషనర్లు సమర్థవంతంగా కృషి చేయాలనీ అన్నారు.

# ఫోర్త్ ఎస్టేట్ ప్రజాప్రయోజనాలను కాంక్షించేదిగా ఉండాలి

## రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి



**ప్రజా దీవెన, నాగార్జున సాగర్:** ప్రజా ప్రయోజనాలను కాంక్షిం చేదిగా ఫోర్త్ ఎస్టేట్ ఉండాలని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలం గాణ మీడియా అకాడమీ ఆధ్వ ర్యంలో నల్గొండ జిల్లా, నాగార్జు నసాగర్ పరిధిలోని జర్నలిస్టు లకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సోషల్ మీడియా పై సోమవారం నాగార్జునసాగర్ లో ని ప్రభుత్వ జూనియర్ కళాశా లలో నిర్వహించిన ఒకరోజు వ ర్క్ షాప్ కు ఆయన ముఖ్యఅతి థిగా హాజరయ్యారు. ఈ సం దర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ జర్నలిజం ప్రజల పక్షాన, ప్రజల మనోభావాలను, ప్రజల ప్రయోజనాలను కాంచించేదిగా ఉండాలన్నారు. ప్రజాప్రయోజనాలను పరిరక్షించే వ్యవస్థ పత్రిక వ్యవస్థని, జర్నలిస్టులు సమాజ సేవకు అంకితం కావాలని, ప్రజలకు సమాచారాన్ని తెలియజేయడం, చైతన్యం చేయడం మీడియా బాధ్యత అని అన్నారు. ప్రజల మనోభావాలను ప్రతిబింబించ లేనప్పుడు ప్రజలకు మీడియాపై నమ్మకం పోతుందన్నారు. సమాజంలో శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థల తర్వాత స్థానం జర్నలిజానిదేనని, ఆ స్థానాన్ని జర్నలిస్టులు నిలబెట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన వర్కింగ్ జర్నలిస్టులు, జర్నలిస్టుల చట్టాలు, పత్రికలు, యాజమాన్యం సంబంధాలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ల వ్యత్యాసాలు, జర్నలిజం చట్టాలు, మార్గ దర్శక సూత్రాలు, తదితర వివరాలను జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఫాక్ట్ చెక్కర్,ఏ ఐ ట్రైనర్ సత్యప్రియ శిక్షణ ఇవ్వగా, సామాజిక మాధ్యమాలపై ముద్దం నరసింహస్వామి శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, నల్గొండ జిల్లా సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, జర్నలిస్టుల జిల్లా సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ ఓ ఎస్ డి .రహమాన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, మీడియా అకాడమీ పిఆర్ఓ శైలేశ్వర్ రెడ్డి తది తరు లు ఉన్నారు.ఈ సందర్భంగా నాగార్జునసాగ ర్ ,నందికొండ, దేవరకొండ, మి ర్యాలగూడ తదితర ప్రాంతాలు జర్నలిస్టులు మీడియా అకాడమీ చైర్మన్ ను శాలువాలు, పూలబో కేలతో సన్మానించారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి

## అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) జే. శ్రీనివాస్.



**ప్రజా దీవెన, నల్లగొండ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి వ చ్చే దరఖాస్తులను నిర్ణీత కాల ప రిమితితో,నాణ్యమైన రీతిలో వే గంగా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ప్ర జావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మం దిరంలో ప్రజల నుండి ఫిర్యా దు లను స్వీకరించారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ మా ట్లా డుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో నమ్మకం తో ప్రజావాణికి వస్తుంటారని, వా రి సమస్యలను పరిశీలించి పరి ష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉ ందన్నారు. ప్ర జా సమసస్యలను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సంతృప్తికరమైన రీతిలో పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు తమ శాఖకు సంబంధించి రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి,డివిజన్ స్థాయి, మండల స్థాయిలలో వచ్చిన దరఖాస్తులపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి క్షేత్ర స్థాయి లోనే సమస్య పరిష్కరించేలా చూడాలని సూచించారు.ఏదైనా కారణం వల్ల దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తే, దానికి గల స్పష్టమైన కారణాలను దరఖాస్తుదారులకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై వారానికోసారి శాఖలవారీగా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహిస్తామని, ప్రజావాణి కార్యక్రమాన్ని జవాబుదారీతనంతో నిర్వహించి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడానికి అధికారులు పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అధికారులు వారి శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ వివరాలను మంగళవారం లోపు జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 68, ఇతర శాఖలకు 57,మొత్తం 125 దరఖాస్తులు వచ్చాయి. ఈ ప్ర జావాణి కార్యక్రమానికి ట్రైనీ కలె క్టర్ శ్రీకాంత్ రెడ్డి, అదనపు కలెక్ట ర్ (స్థానిక సంస్థలు) ప్రేమ్ కరణ్ రెడ్డి,డిఆర్ఓ దశరథ,జిల్లా అధి కారులు, తదితరులు హాజర య్యారు.



# గ్రీవెన్స్ డే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**ప్రజా దీవెన, నల్లగొండ క్రైమ్:** నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాల యంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 38 మంది బాధితులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రతి బాధితుడి ఫిర్యాదును జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యల స్వభావాన్ని బట్టి చట్టపరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా, ప్రతి దరఖాస్తుపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత సమయంలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే పోలీస్ శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రీవెన్స్ డేలో అందిన ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సంబంధిత అధికారులకు సూచించారు.

### ఏఆర్ కానిస్టేబుల్ కు జిల్లా ఎస్పీ అభినందనలు



నల్లగొండ క్రైమ్: నల్లగొండ జిల్లా పోలీస్ శాఖలో ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) విభాగంలో విధులు నిర్వహిస్తున్న బి. పురుషోత్తం రావు బెంగళూరులో అక్టోబర్ 4వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించిన ఆసియా మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షి ప్--2026లో భారతదేశం తరఫున పాల్గొని తన క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ఈ అంతర్జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో ఆయన 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ విభాగంలో పాల్గొన్నారు. విధి నిర్వహణతో పాటు క్రీడలపై ఆసక్తిని కొనసాగిస్తూ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా బి. పురుషోత్తం రావు సోమవారం నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ని మర్యాదపూర్వకంగా కలిశా రు. ఆసియా మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్--2026లో భారతదేశం తరఫున పాల్గొన్నందుకు జిల్లా ఎస్పీ ఆయనను అభినం దించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ వృత్తిపర మైన బాధ్యతలతో పాటు క్రీడల పై ఆసక్తిని కొనసాగించడం అభి నందనీయమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా పట్టుదల, ఆత్మవిశ్వాసం, లక్ష్యసాధన వంటి లక్షణాలను అభివృద్ధి చేస్తాయని తెలిపారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణతో పాటు తమలోని ప్రతిభను గుర్తించి, వివిధ క్రీడా రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం ద్వారా జిల్లా పోలీస్ శాఖకు గుర్తింపు తీసుకువచ్చిన బి. పురుషోత్తం రావు భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఆయన క్రీడా ప్రయాణం ఇతర పోలీస్ సిబ్బం దికి స్ఫూర్తిదాయకంగా నిలవాల ని పేర్కొంటూ శుభాకాంక్షలు తె లిపారు.ఈ కార్యక్రమంలో అ డ్మిన్ ఆర్.ఐ సంతోష్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# న్యూజిలాండ్ పర్యటనకు ముందు.. టీమిండియాకు మాజీ కోచ్ హెచ్చరిక!

**భారత ఫీల్డింగ్ ప్రమాణాలపై మాజీ కోచ్ ఆర్. శ్రీధర్ ఆందోళన**

**2026 టీ20ల్లో క్యాచింగ్ సామర్థ్యం 73.4 శాతంగా నమోదు**

**భారత ఆటగాళ్లు 58 క్యాచ్‌లు చేజార్చుకున్నట్లు గణాంకాలు**

**ఫీల్డింగ్ తప్పిదాలతో నికరంగా 97 పరుగుల నష్టం**

**ఫీల్డింగ్‌లో బాధ్యత, క్రమశిక్షణ పెంచాలని శ్రీధర్ సూచన**




టీ20 క్రికెట్‌లో భారత జట్టు ఫీల్డింగ్ ప్రమాణాలు పడిపోతుండటంపై మాజీ ఫీల్డింగ్ కోచ్ ఆర్. శ్రీధర్ ఆందోళన వ్యక్తం చేశాడు. జట్టులో ఫీల్డింగ్ విషయంలో సమూల మార్పులు రావాలని, ఆటగాళ్లలో బాధ్యత పెంచే సంస్కృతిని నిర్మించాలని సూచించాడు. కొత్తగా జట్టులోకి వస్తున్న ఆటగాళ్లు ఫీల్డింగ్‌లో ఆశించిన స్థాయిలో సిద్ధంగా ఉండటం లేదని వ్యాఖ్యానించాడు. అక్టోబర్ 22 నుంచి ప్రారంభం కానున్న న్యూజిలాండ్ పర్యటన నేపథ్యంలో ఆర్. శ్రీధర్ ఈ వ్యాఖ్యలు చేశాడు.

2026లో టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల గణాంకాల ప్రకారం.. క్యాచింగ్ సామర్థ్యంలో తొలి పది జట్లలో భారత్ చివరి నుంచి రెండో స్థానంలో ఉంది. భారత ఆటగాళ్లు 58 క్యాచ్‌లు వదిలేయగా, క్యాచింగ్ సామర్థ్యం 73.4 శాతంగా నమోదైంది. ఫీల్డింగ్ ద్వారా 129 పరుగులు ఆదా చేసినప్పటికీ, క్యాచ్‌లు వదిలేయడం, గ్రౌండ్ ఫీల్డింగ్‌లో తప్పిదాల కారణంగా 226 పరుగులు సమర్పించుకోవాల్సి వచ్చింది. ఫలితంగా నికరంగా 97 పరుగుల నష్టం వాటిల్లింది. రనౌట్ అవకాశాలను చేజార్చుకోవడంలోనూ భారత్ అన్ని జట్ల కంటే ముందుంది. 19 అవకాశాలను వదిలేయగా, 14 రనౌట్లు మాత్రమే చేసింది. ఐదు స్టంపింగ్ అవకాశాల్లో రెండింటిని కూడా చేజార్చుకుంది. టీ20 ప్రపంచకప్ గెలిచినప్పటికీ ఆ టోర్నీలోనూ భారత ఫీల్డింగ్ ఆశించిన స్థాయిలో లేదని శ్రీధర్ అన్నాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లో స్పష్టమైన ప్రణాళికలు కనిపిస్తున్నా.. ఫీల్డింగ్‌లో అలాంటి సంస్కృతి లోపించిందని అభిప్రాయపడ్డాడు. కొత్తగా వస్తున్న ఆటగాళ్లు బ్యాటింగ్‌పైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారని, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్ తరానికి చెందిన ఆటగాళ్లతో పోలిస్తే ఫీల్డింగ్‌లో వెనుకబడుతున్నారని పేర్కొన్నాడు. ఈ సమస్యను భారత జట్టు ఒక్కటే పరిష్కరించలేదని, దేశీయ క్రికెట్ వ్యవస్థ మొత్తం దీనిపై దృష్టి పెట్టాలని సూచించాడు. క్యాచ్‌లను అందుకోవడం, బంతిని వేగంగా చేరుకోవడం, బౌండరీ నుంచి విసిరే త్రోల వేగం, రనౌట్లు సాధించే సామర్థ్యం వంటి అంశాలను గణాంకాలతో నిరంతరం పర్యవేక్షించాలని చెప్పాడు. ఆటగాళ్లకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించి, ప్రతి మ్యాచ్‌లో వారి ప్రదర్శనను సమీక్షించాలని సూచించాడు. న్యూజిలాండ్‌లో చల్లని వాతావరణం, వెల్లింగ్టన్‌లో బలమైన గాలులు, క్రైస్ట్‌చర్చ్‌లో తక్కువ ఉష్ణోగ్రతలు భారత ఆటగాళ్లకు సవాలుగా మారవచ్చని శ్రీధర్ అన్నాడు. అక్కడి పరిస్థితులకు త్వరగా అలవాటు పడాల్సిన అవసరం ఉందని చెప్పాడు. 15 ఏళ్ల యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ ఫీల్డింగ్‌పైనా శ్రీధర్ ప్రత్యేకంగా స్పందించాడు. అతడి కోసం ప్రత్యేక శిక్షణ ప్రణాళిక రూపొందించి, రోజూ ఫీల్డింగ్ సాధన చేయించాలని సూచించాడు. భవిష్యత్తులో అతడు అత్యుత్తమ ఫీల్డర్‌గా ఎదగాలంటే ఇప్పటి నుంచే క్రమశిక్షణతో శిక్షణ పొందాలని అభిప్రాయపడ్డాడు.

# సానియా మీర్జా 22 ఏళ్ల రికార్డు బ్రేక్

## 17 ఏళ్ల మాయా రాజేశ్వరన్ సంచలనం



భారత టెన్నిస్‌లో ఓ కొత్త తార ఉదయించింది. 17 ఏళ్ల యువ క్రీడాకారిణి మాయా రాజేశ్వరన్ రేవతి తన తొలి ప్రొఫెషనల్ సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. ఈ విజయంతో 22 ఏళ్ల క్రితం టెన్నిస్ దిగ్గజం సానియా మీర్జా నెలకొల్పిన రికార్డును బద్దలు కొట్టింది. అయితే, సానియా మీర్జాతో పోలికను ఆమె సున్నితంగా తిరస్కరించింది. సానియా ఎప్పటికీ ఒక లెజెండ్ అని, తన ఆరాధ్య దైవమని స్పష్టం చేసింది. నైజీరియాలోని లాగోస్‌లో జరిగిన డబ్ల్యూ35 టోర్నమెంట్‌లో మాయా అద్భుత ప్రదర్శన కనబరిచింది. క్వాలిఫయర్‌గా బరిలోకి దిగి, మెయిన్ డ్రాలో ఒక్క సెట్ కూడా కోల్పోకుండా సింగిల్స్ టైటిల్ కైవసం చేసుకుంది. ఫైనల్‌లో స్పెయిన్ క్రీడాకారిణి సెలియా సెర్వినో రూజ్‌ను 6-4, 6-2 తేడాతో ఓడించి, డబ్ల్యూ35 టైటిల్ గెలిచిన అతి పిన్న వయస్కురాలైన భారతీయ మహిళగా నిలిచింది. అంతేకాకుండా, ఉక్రెయిన్‌కు చెందిన యెలిజవేటా కోట్లియార్‌తో కలిసి డబుల్స్ టైటిల్‌ను కూడా గెలుచుకుని డబుల్ ధమాకా సృష్టించింది. ఈ విజయం తన ప్రొఫెషనల్ కెరీర్‌లో కేవలం ఆరంభం మాత్రమేనని మాయా చెప్పింది. “ఇది నా ప్రొఫెషనల్ కెరీర్‌కు మంచి ఆరంభం. ఈ విజయ[illegible] మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. రాబోయే టోర్నమెంట్లలో ఈ ఆత్మవిశ్వాసాన్ని కొనసాగిస్తాను” అని వివరించింది. సానియా మీర్జా గురించి మాట్లాడుతూ “ఆమె ఒక లెజెండ్, ఆమెను అధిగమించడం సాధ్యం కాదు. ఆమె వల్లే దేశంలో టెన్నిస్‌కు ఇంత గుర్తింపు వచ్చింది. నేను ఇప్పటికీ ఆమె ఇంటర్వ్యూలు, పాడ్‌కాస్ట్‌లు వింటాను” అని పేర్కొంది. టోర్నీ తొలి రౌండ్‌లో టాప్ సీడ్ క్రీడాకారిణితో జరిగిన మ్యాచ్‌లో ఓ ఆసక్తికర సంఘటనను ఆమె గుర్తుచేసుకుంది. తొలి సెట్‌లో 0-5తో వెనుకబడినప్పుడు, కోర్టులోని గడియారం చూశానని, ‘కేవలం 25 నిమిషాల్లో సెట్ కోల్పోకూడదు’ అని అనుకున్నానని చెప్పింది. ఆ పట్టుదలతో ఆ సెట్‌ను 7-5తో గెలిచి, మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. గతంలో తాను స్పెయిన్‌కు చెందిన టెన్నిస్ దిగ్గజం రఫెల్ నాదల్ అకాడమీలో శిక్షణ తీసుకున్నానని మాయా వెల్లడించింది. నాదల్, అతడి మాజీ కోచ్ టోనీ నాదల్‌తో మాట్లాడే అవకాశం లభించిందని, వారి అనుభవాలు ఎంతో స్ఫూర్తినిచ్చాయని తెలిపింది. ప్రస్తుతం ఫ్రాన్స్‌లోని ఎలైట్ టెన్నిస్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్నట్లు చెప్పింది. భవిష్యత్తులో మరిన్ని ప్రొఫెషనల్ టోర్నమెంట్లలో పాల్గొని, తన ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెడతానని మాయా రాజేశ్వరన్ పేర్కొంది.

# క్యాచ్‌ల వేటలో తిలక్ వర్మ అరుదైన రికార్డు.. భారత క్రికెటర్లలో టాప్!

భారత యువ బ్యాటర్ తిలక్ వర్మ టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అరుదైన ఘనత సాధించాడు. ఫీల్డర్‌గా 50 క్యాచ్‌లు అందుకున్న ఐదో భారత ఆటగాడిగా నిలిచాడు. అంతేకాదు.. ఈ మైలురాయిని అత్యంత సమర్థంగా చేరుకున్న భారత ఫీల్డర్‌గా రికార్డు సృష్టించాడు. వెస్టిండీస్‌తో ఆదివారం ఇండోర్‌లో జరిగిన మూడో టీ20లో ఈ ఘనత అందుకున్నాడు.

## 68 మ్యాచ్‌ల్లోనే 50 క్యాచ్‌లు

తిలక్ వర్మ కేవలం 68 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లోనే 50 క్యాచ్‌లు పట్టాడు. ప్రతి ఇన్నింగ్స్‌కు సగటున 0.757 వికెట్లను క్యాచ్‌ల రూపంలో అందించడంలో అతడు ముందున్నాడు. కనీసం 50 ఔట్‌ఫీల్డ్ క్యాచ్‌లు అందుకున్న భారత ఆటగాళ్లలో ఇదే అత్యుత్తమ నిష్పత్తి. ప్రపంచవ్యాప్తంగా ఈ జాబితాలో యూఏఈ ఆటగాడు మహమ్మద్ వసీమ్ మాత్రమే తిలక్ కంటే ముందున్నాడు. వసీమ్ 99 మ్యాచ్‌ల్లో 76 క్యాచ్‌లు అందుకుని 0.767 నిష్పత్తితో అగ్రస్థానంలో ఉన్నాడు.

## భారత దిగ్గజాల సరసన చోటు

టీ20ల్లో భారత్ తరఫున అత్యధిక క్యాచ్‌లు అందుకున్న ఆటగాళ్ల జాబితాలో తిలక్ ఐదో స్థానంలో నిలిచాడు. రోహిత్ శర్మ 65 క్యాచ్‌లతో అగ్రస్థానంలో ఉండగా.. హార్దిక్ పాండ్యా 64, సూర్యకుమార్ యాదవ్ 58, విరాట్ కోహ్లీ 54 క్యాచ్‌లతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇప్పుడు తిలక్ 50 క్యాచ్‌లతో ఈ జాబితాలో చోటు సంపాదించాడు.

# సమాచార హక్కు సామాన్యుడి వజ్రాయుధం

**21 ఏళ్లు పూర్తి చేసుకున్న స మాచార హక్కు చట్టం**

**కేతావత్ బాబురామ్ నాయక్ డిమాండ్**

**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** “భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ సమాచారం అనేది అధికారుల సొంత ఆస్తి కాదు.. అది ప్రజల రాజ్యాంగబద్ధమైన హక్కు. ప్రజల పన్నులతో నడిచే ప్రభుత్వాల్లో ‘మా డబ్బు -- మా లెక్క’ అని నిలదీసే సంపూర్ణ అధికారం ప్రతి పౌరుడికీ ఉంది” అని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్ (ఎంటెక్) స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టం--2005 అమలులోకి వచ్చి నేటితో (12 అక్టోబర్ 2026) విజయవంతంగా 21 సంవత్సరాలు పూర్తి చేసుకుని 22వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉన్న పౌరులకు సమాచార హక్కు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజ్యాంగ మూలాలు - సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం

ఈ సందర్భంగా కేతావత్ బాబురామ్ నాయక్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని అధికరణ 19(1)(ఎ) కల్పించిన భావప్రకటన స్వేచ్ఛ, అధికరణ 21 కల్పించిన జీవించే హక్కుల నుంచే ఈ చట్టం రూపుదిద్దుకుందని వివరించారు. పాలనలో పారదర్శకత, సమాచారం తెలుసుకునే హక్కు లేకుండా భావప్రకటన స్వేచ్ఛకు పరిపూర్ణత ఉండదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసిందన్నారు. గ్రామాల్లోని రైతుల నుంచి నగరాల్లోని శ్రామికులు, విద్యార్థుల వరకు ప్రతి సామాన్యుడి చేతిలో ఇది అవినీతిని అడ్డుకునే రక్షణ కవచంగా నిలిచిందని పేర్కొన్నారు.

గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాలు, రెవెన్యూ, విద్యా, వైద్య, సంక్షేమ శాఖల్లో పనుల పరిపాలనా అనుమతులు, సాంకేతిక అనుమతులు, అంచనా వ్యయం, ఒప్పంద నిబంధనల వివరాలు, కొలతల పుస్తకాలు, బిల్లుల చెల్లింపుల ధ్రువీకరించిన ప్రతులను పౌరులు చట్టబద్ధంగా పొందవచ్చని చెప్పారు. తెలంగాణలో ధరణి, పహాణీలు, భూ రికార్డులు, మార్పిడి దరఖాస్తులు, విద్యార్థుల ఉపకార వేతనాలు, సంక్షేమ పథకాల పారదర్శకతలో ఈ చట్టం కీలకపాత్ర పోషిస్తోందని వివరించారు.

చట్టంలోని సమగ్ర నిబంధనలు -- పౌరుల చట్టపరమైన హక్కులు

చట్టంలోని కీలక నిబంధనలను ప్రస్తావిస్తూ ఆయన మాట్లాడుతూ.. సెక్షన్ 2(ఎఫ్), సెక్షన్ 2(జె)ల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లోని ఫైళ్లు, కాగితాలు, ఉత్తర్వులు, మెమోలు, ఒప్పందాలు, తనిఖీ నివేదికలను పౌరులు స్వయంగా పరిశీలించవచ్చని, పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అధికారిక ముద్రతో కూడిన ధ్రువీకరించిన ప్రతులు పొందే పూర్తి అధికారం ప్రజలకు ఉందని తెలిపారు. సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ శాఖలు బడ్జెట్లు, ఖర్చులు, పనుల అంచనాలు, సంక్షేమ పథకాల వివరాలను ప్రజలు అడగకముందే తమంతట తాముగా స్వచ్ఛందంగా అధికారిక అంతర్జాల వేదికల్లో, నోటీసు బోర్డులలో నిరంతరం వెల్లడించాల్సి ఉంటుందన్నారు.



దరఖాస్తు విధానం గురించి వివరిస్తూ.. సెక్షన్ 6(1) ప్రకారం సామాన్యులు తెల్ల కాగితంపై సరళమైన భాషలో నేరుగా ప్రజా సమాచార అధికారికి దరఖాస్తు చేసుకోవచ్చని, పొరపాటున దరఖాస్తు వేరే కార్యాలయానికి వెళ్లినా సెక్షన్ 6(3) ప్రకారం 5 రోజుల్లోగా సరైన శాఖకు బదిలీ చేయాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని పేర్కొన్నారు. సెక్షన్ 7(1) ప్రకారం సాధారణ సమాచారాన్ని 30 రోజుల్లోగా, ప్రాణ రక్షణ లేదా వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన సమాచారమైతే 48 గంటల్లోగా అందించాలని గుర్తుచేశారు. సెక్షన్ 7(5) ప్రకారం తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలకు రుసుము మినహాయింపు ఉందని, నిర్ణీత 30 రోజుల గడువు దాటిన తర్వాత ఇచ్చే సమాచారాన్ని సెక్షన్ 7(6) ప్రకారం పూర్తిగా ఉచితంగానే అందించాలని స్పష్టం చేశారు. ఒకవేళ సమాచారంలో కొంత భాగం మినహాయింపులకు లోబడి ఉన్నా, సెక్షన్ 10 ప్రకారం మిగిలిన ప్రజా ప్రయోజన సమాచారాన్ని వేరు చేసి తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. గడువులోగా సమాచారం రాకపోయినా లేదా అసంపూర్ణంగా ఇచ్చినా సెక్షన్ 19(1) కింద మొదటి అప్పీల్, సెక్షన్ 19(3) కింద సమాచార కమిషన్‌కు రెండో అప్పీల్ చేసుకోవచ్చని వివరించారు. ఉద్దేశపూర్వకంగా సమాచారం దాచినా, ఆలస్యం చేసినా సెక్షన్ 20 ప్రకారం బాధ్యులైన అధికారులపై రోజుకు రూ.250 చొప్పున గరిష్ఠంగా రూ.25,000 వరకు జరిమానా విధించే అధికారం కమిషన్‌కు ఉందని తెలిపారు.

చట్టం అమలులో వైఫల్యాలు -- విచారణల్లో తీవ్ర జాప్యం

నిబంధనలు ఇంత పటిష్టంగా ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల చట్టం లక్ష్యం దెబ్బతింటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 30 రోజుల్లో రావాల్సిన సమాచారం కోసం ప్రజలు ఏళ్ల తరబడి మొదటి, రెండో అప్పీళ్ల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్లలో కమిషనర్ల ఖాళీలు పేరుకుపోవడం వల్ల వేల సంఖ్యలో కేసులు పెండింగ్‌లో పడిపోతున్నాయని చెప్పారు. సమాచారం సకాలంలో అందకపోతే ఆ సమాచార విలువ నశిస్తుందని హెచ్చరించారు. అంతేకాకుండా ప్రజా ప్రయోజనాల కోసం నిలదీసే సమాచార హక్కు కార్యకర్తలపై దాడులు, బెదిరింపులు పెరగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర విఘాతమని, రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమని స్పష్టం చేశారు.

## ప్రభుత్వాల ముందు సంస్థ 10 ప్రధాన డిమాండ్లు

- సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా అమలయ్యేందుకు కేతావత్ బాబురామ్ నాయక్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కింది డిమాండ్లను ముందుంచారు:
- పెండింగ్ కేసుల పరిష్కారం: కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్లలో పేరుకుపోయిన రెండో అప్పీళ్లు, ఫిర్యాదులను నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించాలి.
- కమిషనర్ల ఖాళీల భర్తీ: సమాచార కమిషన్లలో ఖాళీగా ఉన్న కమిషనర్ల పోస్టులను వెంటనే భర్తీ చేసి, పూర్తిస్థాయి సిబ్బంది, సాంకేతిక వసతులు కల్పించాలి.
- 30 రోజుల గడువు పక్కా అమలు: సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల గడువులోగా నిర్దిష్ట సమాధానం ఇచ్చేలా అధికారులపై శాఖాపరమైన నిఘా పెట్టాలి.
- సెక్షన్ 4 స్వచ్ఛంద అమలు: ప్రభుత్వ ఖర్చులు, పనుల ఒప్పందాలు, నిధుల వినియోగాన్ని అధికారిక అంతర్జాల వేదికల్లో, గ్రామసభల్లో ప్రజల ముందుంచాలి.
- జరిమానా నిబంధనల పెంపు: సెక్షన్ 20 జరిమానాను రోజుకు రూ.1,000కి, గరిష్ఠ పరిమితిని రూ.1 లక్షకు పెంచేలా చట్ట సవరణ చేయాలి.
- ప్రతి 6 నెలలకు సమీక్షలు: జిల్లా, డివిజన్ స్థాయిలలో పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ల ఆధ్వర్యంలో తప్పనిసరి సమీక్ష సమావేశాలు నిర్వహించాలి.
- కార్యకర్తలకు చట్టబద్ధ రక్షణ: ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే సమాచార హక్కు కార్యకర్తలకు రక్షణ కల్పించే ప్రత్యేక భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయాలి.
- పాఠ్యాంశాల్లో చేర్చడం: పాఠశాలలు, కళాశాలల పాఠ్యప్రణాళికలో సమాచార హక్కు చట్టం, పౌర హక్కులను పాఠ్యాంశాలుగా చేర్చాలి.
- అధికారులకు నిరంతర శిక్షణ: ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీల్ అధికారులకు చట్ట నిబంధనలపై క్రమం తప్పకుండా శిక్షణ ఇవ్వాలి.
- వార్షిక పనితీరు నివేదికలు: ప్రతి శాఖ తమ సమాచార హక్కు దరఖాస్తులు, ఇచ్చిన సమాచారం, తిరస్కరణల వివరాలతో వార్షిక నివేదికలను పారదర్శకంగా ప్రచురించాలి.

ప్రశ్నించడం నేరం కాదు.. పౌరుడి హక్కు!

”ప్రభుత్వ రికార్డులను ప్రశ్నించడం అధికారులను కించపరచడం కాదు; అది పరిపాలనను సంస్కరించే పౌర బాధ్యత. ప్రతి గ్రామంలో కనీసం నలుగురైనా సమాచార హక్కుపై అవగాహన ఉన్న పౌరులు తయారైనప్పుడే పాలనలో నిజమైన మార్పు వస్తుంది” అని కేతావత్ బాబురామ్ నాయక్ పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాలు, రైతులు, బలహీన వర్గాల్లో చైతన్యాన్ని రగిలించేందుకు రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ నిరంతరం క్షేత్రస్థాయిలో పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

మా డబ్బు -- మా లెక్క!

సమాచార హక్కు చట్టం వర్ధిల్లాలి -- అవినీతి రహిత భారతదేశం ఆవిష్కృతం కావాలని ఆయన కోరారు.



## అసలు ఊహించలేదు.. జడ్జిగా అవకాశం రావడంపై అనుపమ కామెంట్స్!

టాలీవుడ్ టాలెంటెడ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ నటిస్తూ అదరగొడుతున్న ఆమె, త్వరలోనే 'క్రేజీ కల్యాణం' సినిమాతో అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉన్న అనుపమ, ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొని తన కెరీర్‌కు సంబంధించిన ఎన్నో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా రియాలిటీ షోకి జడ్జిగా మారడంపై ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇంటర్వ్యూలో భాగంగా "అది కొత్త ఏమీ కాదు.. జడ్జి అవ్వడం, డాన్స్ షో చేయడం మీకు ఎలా అనిపించింది?" అని ప్రశ్నించగా, అనుపమ చాలా సరదాగా స్పందించారు. "నాకు కూడా ఇదొక పెద్ద షాకే. నేను అసలు ఊహించలేదు. సడన్‌గా అలాంటి ఒక అవకాశం వచ్చింది. కొత్త విషయాలను ప్రయోగాత్మకంగా చేయడం నాకు ఇష్టం కాబట్టి వెంటనే ఓకే చెప్పాను. ఇక ఇప్పటికే సినిమాలు, షార్ట్ ఫిలిమ్స్, మ్యూజిక్ వీడియోలు చేశాను" అంటూ తన ఆశ్చర్యంతో పాటు ఎగ్జైట్‌మెంట్‌ను పంచుకున్నారు. తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న 'ఢీ' డ్యాన్స్ షోకు అనుపమ పరమేశ్వరన్, జానీ మాస్టర్ జడ్జ్‌లుగా వ్యవహరిస్తున్నారు. సినిమాల్లో గ్లామర్, యాక్టింగ్‌తో అలరించే అనుపమ, తొలిసారి ఒక డ్యాన్స్ రియాలిటీ షోకి జడ్జిగా ఎంట్రీ ఇవ్వడం ఆమె కెరీర్‌లో మరో విశేషంగా నిలిచింది. ఇదిలా ఉంటే, అక్టోబర్ 16న విడుదల కానున్న 'క్రేజీ కల్యాణం' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బద్రప్ప గాజుల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో తరుణ్ భాస్కర్, అనుపమ పరమేశ్వరన్, అఖిల్ రాజ్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఇక తెలంగాణ గ్రామీణ నేపథ్యం, బంధువుల గొడవలు, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా సాగే ఈ సినిమా ట్రైలర్ ఇటీవల విడుదలై యూట్యూబ్‌లో దూసుకుపోతోంది.

## విద్యా బాలన్ ఐకానిక్ హిట్ 'ది డర్టీ పిక్చర్' పార్ట్ 2!

బాలీవుడ్ లో బోల్డ్ కంటెంట్ సంచలనం సృష్టించిన సీక్వెల్స్ జాబితాలోకి మరో ఐకానిక్ హిట్ సినిమా చేరబోతోంది. విద్యా బాలన్ ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ -ది డర్టీ పిక్చర్- విడుదలై 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్మాత ఏక్తా కపూర్ ఆ చిత్రానికి సీక్వెల్‌ను అధికారికంగా ప్రకటించారు. -ది డర్టీ పిక్చర్ 2-రూపకల్పనకు సంబంధించిన పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, ప్రేక్షకులకు చెప్పడానికి సరికొత్త కథ సిద్ధంగా ఉందని వెల్లడించారు. -నేను ప్లాన్ చేస్తున్న అతిపెద్ద ప్రాజెక్టులలో -ది డర్టీ పిక్చర్ 2- ఒకటి. సరిగ్గా 15 ఏళ్ల తర్వాత ఈ సీక్వెల్ చేయడానికి పూనుకున్నాను. ఎందుకంటే? ఈసారి వెండితెరపై ఆవిష్కరించడానికి బలమైన, ప్రాధాన్యత కలిగిన కథ నా వద్ద ఉందని నమ్ముతున్నాను- అని ఏక్తా కపూర్ వ్యాఖ్యానించారు. 2011లో మిలన్ లుథ్రియా దర్శకత్వంలో తెరకెక్కిన -ది డర్టీ పిక్చర్స్- చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డు కలెక్షన్లు సాధించడమే కాకుండా విమర్శకుల ప్రశంసలతో ఐకానిక్ మూవీగా నిలిచింది. దక్షిణాది నటి సిల్క్ స్మిత జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో విద్యా బాలన్ నటించగా, నసీరుద్దీన్ షా, ఇమ్రాన్ హాష్మీ, తుషార్ కపూర్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాలో నటనకు గాను విద్యా బాలన్‌కు ఉత్తమ నటిగా జాతీయ ఫిల్మ్ అవార్డు కూడా వరించింది. సిల్క్ స్మిత పాత్ర గురించి, సినిమా మూలసూత్రం గురించి ఏక్తా కపూర్ మరోసారి గుర్తు చేసుకున్నారు. -ఆ సినిమాలో సిల్క్ స్మితను నేను ఎప్పుడూ ఒక బాధితురాలిగా చూడలేదు. సమాజం ఆమె సెక్సువాలిటీపై మోపిన నిందలను, ఆంక్షలను ఎదురించి ఆత్మగౌరవంతో జీవించిన మహిళగా చూశాను. సెక్సువాలిటీ అనేది వ్యక్తిగత ఎంపిక. తన స్వేచ్ఛను ఆస్వాదించిన మహిళగా ఆ పాత్రను మలిచాం. అందుకే ఆ చిత్రం అంత పెద్ద హిట్ అయిందని- పేర్కొన్నారు.





## రాజమౌళి గ్లోబల్ విజయంలాగే రణ్‌బీర్ రామాయణం!

రణ్‌బీర్ కపూర్ కథానాయకుడిగా నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మోస్ట్ అంటిసిపేటెడ్ ప్రాజెక్ట్ -రామాయణం- పై బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా గ్లోబల్ లెవెల్ అంబిషన్స్‌ను రాజమౌళి తెరకెక్కించిన -ఆర్.ఆర్.ఆర్- విజయంతో పోల్చారు. ప్రతి భారతీయుడు గర్వపడేలా ప్రపంచవ్యాప్తంగా మన సినిమాల స్థాయిని పెంచే భారీ ప్రయత్నాలను అందరూ ప్రోత్సహించాలని అభి ప్రాయపడ్డారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న ఈ పౌరాణిక చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, యశ్ రావణాసురుడిగా నటిస్తున్నారు. భారతీయ సంస్కృతి, ఇతిహాసాల ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉండటంతో పాటు కొన్ని వర్గాల నుంచి సోషల్ మీడియాలో ట్రోలింగ్ కూడా ఎదురవుతోంది. దీనిపై స్పందించిన గుల్షన్ దేవయ్య.. సినిమా నచ్చినా? నచ్చకపోయినా? ప్రపంచవ్యాప్తంగా మన సత్తా చాటే ఇలాంటి పెద్ద ప్రయత్నాలకు అందరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అయితే రామాయణం వంటి పౌరాణిక ఇతిహాసాలను తెరకెక్కించడం అంత సులువు కాదని గుల్షన్ అంగీకరించారు. గతంలో వచ్చిన రామానంద్ సాగర్ -రామాయణ్- సీరియల్‌లో అరుణ్ గోవిల్ పోషించిన రాముడి పాత్రను నేటి తరంలో చాలా మంది తమ బాల్యపు జ్ఞాపకాలుగా, భావోద్వేగాలతో ముడిపెట్టి చూస్తుంటారన్నారు. ఈ నేపథ్యంలో ఆధునిక హంగులతో రాముడి పాత్రను మలచడం, ప్రేక్షకులకు ఆ భావోద్వేగాన్ని పంచడం నటీనటులకు, దర్శ కులకు పెద్ద సవాల్‌తో కూడిన విషయమని విశ్లేషించారు.



## సాయి పల్లవి లవ్ మ్యాటర్ రివీల్ చేసిన జగపతిబాబు!

టాలీవుడ్ సీనియర్ విలక్షణ నటుడు జగపతిబాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న క్రేజీ టాక్ షో 'జయమ్ము నిశ్చయమ్ము రా' జీ తెలుగులో ప్రసారమై భారీ విజయం సాధించిన ఈ షోకి ఇప్పుడు సీజన్ 2 తో మరింత జోరుగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ కొత్త సీజన్‌కు సంబంధించిన ఫస్ట్ ఎపిసోడ్ ప్రోమో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ షోకి మోస్ట్ టాలెంటెడ్ బ్యూటీ సాయి పల్లవి ఫస్ట్ గెస్ట్‌గా విచ్చేసి చేసిన సందడి హైలైట్‌గా నిలిచింది. ప్రోమో స్టార్టింగ్‌లోనే జగపతిబాబు సాయి పల్లవిని ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించారు. "మనం ఇలా ఫేస్ టూ ఫేస్ కలవడం ఇదే మొదటిసారి" అని జగపతిబాబు అనగా, "అప్పుడు ఒకసారి ఫోన్‌లో మాట్లాడాం కదా సార్" అని సాయి పల్లవి గుర్తుచేశారు. దానికి జగపతిబాబు నవ్వుతూ "అబ్బో వద్దు.. ఆ విషయం గుర్తు చేయకు" అనడంతో సరదా నవ్వులు పూశాయి. ఇక మీ ఇంట్లో మీకు ఎవరింటే భయం అని అడగగా, అమ్మ నాన్న అంటేనే తనకు భయమని, కానీ ఇప్పుడు వాళ్లకు తనంటేనే భయం అంటూ సాయి పల్లవి నవ్వులు పూయించారు. "ఫిదా సినిమా తర్వాత నీకు అభిమానులు మరింత పెరిగిపోయారు" అంటూ జగపతిబాబు ఆమెను మెచ్చుకున్నారు. ఆ తర్వాత సాయి పల్లవికి ఎవరిపై ఇష్టం ఉంది, ఆమె క్రష్ ఎవరు అనే ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. స్క్రీన్ పై సాయి పల్లవికి ఇష్టమైన వ్యక్తిని సర్ ప్రైజ్‌గా చూపించగా, ఆమె సిగ్గుపడుతూ "అయ్యో బాబోయ్!" అంటూ ఆశ్చర్యపోయారు. అసలు ఆ లవ్ మ్యాటర్ ఏంటి, ఆ వ్యక్తి ఎవరు అనే సస్పెన్స్ ఫుల్ ఎపిసోడ్‌లో తెలియనుంది. ఇక ఈ ప్రోమో చూశాక అభిమానుల్లో క్యూరియాసిటీ తారాస్థాయికి చేరింది.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA